స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 55 | మంగళవారం, 14 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 55 | TUESDAY, JULY 14, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## ఉద్యమకారుల గుర్తింపులో మరో కీలక అంకం

• ముఖాముఖిలో చారిత్రాత్మక డిమాండ్లపై కమిటీ • మూడు జిల్లాల నుండి తరలివచ్చిన పోరాటయోధుల సలహాలు, సూచనలు స్వీకరణ

2





## కేంద్రం సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

• పార్లమెంటులో వివిధ సమస్యలపై ప్రస్తావించాలి • మెట్రో, ట్రిపుల్ఆర్ తదతర అంశాలపై అనుమతులు రాబట్టాలి • ఎంపీలతో ప్రజాభవన్‌లో సిఎం రేవంత్ భేటీ • ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొంగులేటి హాజరు • సమావేశంలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఎంపీలు హాజరు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారం ఉంటేనే తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించగలం అని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సి ఉందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ అంశాలపై అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ రాష్ట్ర ఎంపీలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రాజెక్టులు, అనుమతులు రావాల్సిన అంశాలను ఎంపీలకు వివరించి వాటి సాధనకు పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరయ్యారు. హైదరాబాద్‌కు ఎవిఓను తీసుకురావాలి. ఇందుకు బీజేపీ ఎంపీలు చొరవ చూపాలన్నారు. మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. మెట్రో విస్తరణకు సంబంధించి రుణాల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. ఆరఆరఆర్ మిగతా 2లో..

## విద్యార్థుల్లో కులవివక్ష దూరం..


2 లో..

• యంగ్ ఇండియా స్కూళ్లతో విద్యాభివృద్ధి • ఎస్‌సి కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## సమ్మక్క సాగర్‌పై ప్రభుత్వ దృష్టి

• ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి • రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం • ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, సీతక్క క్షేత్రస్థాయి పరిశీలన • సాధ్యమైనంత మేర గోదావరి జలాల వినియోగం • మేడిగడ్డ వద్ద గేట్లు మూసివేస్తే బ్యారేజ్‌కు ప్రమాదం • నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక మేరకు నడుచుకుంటున్నామని వివరణ



ములుగు, జులై 13 (వార్త వేదిక సూర్య):

గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద నిర్మిస్తున్న సమ్మక్క సాగర్ ప్రాజెక్టును సోమవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్–గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల పురోగతిని మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీటి నిల్వ సామర్థ్యం, సాగునీటి పంపిణీ వ్యవస్థ, నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితి, మౌలిక వసతుల అభివృద్ధిపై మిగతా 2లో..

## కరువు పరిస్థితులపై ప్రశ్నిస్తే బూతులా?

• సైకో తీరుగా సిఎం రేవంత్ వ్యవహారం • రేవంత్ భాషపై డిజిపి కేసు నమోదు చేయాలి • కెసిఆర్ పథకాలు పక్కన పెట్టింది నిజం కాదా? • నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్‌రావు

సంగారెడ్డి, జులై 13 (వార్త వేదిక సూర్య):

కరువు పరిస్థితులపై విలేకర్లు ప్రశ్నిస్తే విపీకలు కోసి రక్తం చల్లితే వానలు పడతాయని మాట్లాడుతున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సైకో రాజ్ కుమార్‌కు ఏమైనా తేడా ఉందా..? ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన మాటేనా ఇదని మాజీ మంత్రి, బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. నారాయణఖేడ్ బీఆరఎస్ ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కోస్తాం, రక్తం చల్లుతాం అని హింసను ప్రేరేపించేలా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి విద డీజీపీ ఎందుకు కేసు నమోదు చేయడం లేదన్నారు.. పోలీసులు కండ్లు మసుకున్నారా? చట్టం సామాన్యుడికైనా, ముఖ్యమంత్రికైనా



ఒక్కటే. రేవంత్ రెడ్డిపై తక్షణమే కేసు నమోదు చేయాలన్నారు. ఒక పక్క కరువు వస్తుంటే.. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వండయ్యా అని అడిగితే వి పీకలు నొక్కుతా అంటున్నాడు. రిటైర్డ్ ఇంజనీర్లు మేడిగడ్డ లేకుండానే నీళ్లు లిఫ్ట్ చేయొచ్చని సలహా ఇస్తే వాళ్లను జైల్లో పెడతా అంటున్నాడు. ఇదా ఒక ముఖ్యమంత్రి చేయాల్సిన పని. రిపేర్లు చేస్తామని సింగూరు ప్రాజెక్టును ఖాళీ చేయించారు. తీరా వానాకాలం వచ్చినా 30పైసల పని కూడా జరగలేదు. ఉన్న నీళ్లు వృధాగా పోయాయి, ఇప్పుడు తాగడానికి కూడా నీళ్లు లేకుండా చేశారన్నారు. ఎన్నికల ముందు ప్రతి గింజా కొంటాం, అన్నింటికీ బోనస్ ఇస్తాం అని ప్రగల్భాలు పలికారు. ఇప్పుడేమో కేంద్రం ఏది కొనుమంటే అదే కొంటాం, ఎంత కొనుమంటే అంతే కొంటాం అంటూ చేతులెత్తేశారని హరీశ్ రావు పేర్కొన్నారు. 20? ప్రభుత్వం కొంటే, మిగతా 80? రైతులు అడ్డికి పావుశేరు చొప్పున బయట అమ్ముకుని నష్టపోవాలా.. ఢిల్లీ చెప్పినట్లే వినడానికి మిగతా 2లో..

## ఎల్‌నినోను ఎదుర్కొందాం

• ఇందుకు ప్రభుత్వం సర్వం సిద్ధంగా ఉంది • మొత్తం మూడు దశల ముందస్తు కార్యాచరణ • ఇక్రిశాట్‌లో శాస్త్రవేత్తలతో మంత్రి తుమ్మల ఉన్నతస్థాయి సమీక్ష • కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండాలి • వాతావరణ, భూగర్భజలాలు, నీటిలభ్యత పరిస్థితులపై బులెటిన్ విడుదల • 'రైతు నేస్తం' కార్యక్రమంలో ఎల్‌నినోపై రైతులకు ప్రత్యేక అవగాహన • రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




హైదరాబాద్, జులై13(వార్త వేదిక సూర్య):

ఎల్‌నినో ప్రభావాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ఇక్రిశాట్‌లో భారత వాతావరణ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మి'లలెట్స్ రీసెర్చ్, సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధరంగ ఉన్నతాధికారులతో మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మడు దశల కంటింజెన్సీ ప్రణాళికలను ఈ సమావేశంలో సమగ్రంగా పరిశీలించి, శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తుది కార్యాచరణపై మంత్రి చర్చించారు. ముందుగా వివిధ ఇన్‌స్టిట్యూట్ నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు ఎల్‌నినో పరిస్థితులను తట్టుకునేవిధంగా వారు వారు సిద్ధం చేసిన కార్యచరణను మంత్రికి తెలియచేశారు. ముఖ్యంగా కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా తట్టుకొనే పంటలు మరియు రకాలు, మిగతా 2లో..




## టీజీటెట్ ఫలితాల విడుదల

• అర్హత సాధించిన 50,544 మంది • ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ • 21న విడుదల చేస్తామన్న విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్

హైదరాబాద్, జులై13 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టీజీటెట్'జూన్ 2026 ఫలితాలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు. జూన్ 16నుంచి 22వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో 10 సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1,53,752 మంది దరఖాస్తు చేసుకోగా, 1,15,028 మంది మిగతా 2లో..

## సింగరేణిని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్, కాంగ్రెస్

• గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారు • అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది • సింగరేణి భరోసా యాత్రలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

కొత్తగూడెం, జూలై 13 (వార్త వేదిక సూర్య):

సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు. సింగరేణిని అప్పుడు బీఆరఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని.. బొగ్గు గనులను పారదర్శకంగా కేటాయించాలని స్పష్టం చేసిందని తెలిపారు. సింగరేణిలో కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల'2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిలో బొగ్గు మాయమైందని కేటీఆర్, హరీశ్ లేఖలు మిగతా 2లో..







## నరహంతకుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య

• రంగారెడ్డి జిల్లా పెంజర్ల పొలాల్లో మృతదేహం లభ్యం • స్థానికుల సమాచారంతో రాజ్‌కుమార్ గుర్తింపు • మృతదేహం పక్కన పాయిజన్ బాటిల్ లభ్యం • శవం పక్కనే ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు • హత్యకు ముందు వీడియో కాల్ రికార్డు చేసిన హంతకుడు • అంత్యక్రియలపై సందిగ్ధం.. • పలు రకాల డిమాండ్లతో పోలీసుల్లో అయోమయం • గ్రామంలోకి తీసుకుని రానివ్వమని ప్రజల హెచ్చరిక

2 లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 55 మంగళవారం 13 జులై, 2026

## టీజీటెట్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 50,544 మంది అర్హత సాధించగా, మొత్తం ఉత్తీర్ణత శాతం 43.94గా నమోదైంది. పేపర్‘1లో ఉత్తీర్ణత శాతం 65.29గా ఉండగా, పేపర్‘2 (మ్యాథ్స్ అండ్ సైన్స్)లో 40.76 శాతం, పేపర్‘2 (సోషల్ స్టడీస్)లో 25.79 శాతం అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టీజీటెట్ నోటిఫికేషన్‌ను జూలై 21న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఆ పరీక్షలు సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు సీబీటీ విధానంలో నిర్వహించబడతాయి. ఇకపై ప్రతి సంవత్సరం మొత్తం నాలుగు టెట్ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిలో రెండు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు, మరో రెండు సాధారణ అభ్యర్థులకు కేటాయించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టీజీటెట్ నోటిఫికేషన్ జూలై 21న విడుదల కానుంది. ఈ పరీక్షలు సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు సీబీటీ విధానంలో నిర్వహించబడతాయి. ఇకపై ప్రతి సంవత్సరం రెండు టెట్‌లు ఇన్‌సర్వీస్ టీచర్లకు, మరో రెండు సాధారణ అభ్యర్థులకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## సింగరేణిని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్, కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

రాసినట్లు చెప్పారు. 'సింగరేణి అంశంలో కేంద్రం తలదూర్చదని వికు తెలియదా? మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సింగరేణి డబ్బు ఖర్చు చేస్తారా? సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారని వ్యాఖ్యానించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణిలో ఏం జరిగినా కేంద్రాన్ని సంప్రదించడం లేదన్నారు. సింగరేణిపై కేంద్రం పెత్తనం ఉండదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వాల విధానాలపై మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వ కాలంలో దేశంలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం జరిగిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ సమయంలో జరిగిన బొగ్గు గనుల కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని, అనంతరం బొగ్గు బ్లాకుల కేటాయింపులు పారదర్శకంగా జరగాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వేలం పక్రియ లేకుండానే సింగరేణికి తాడిచర్ల‘2 బొగ్గు బ్లాక్ను కేటాయించిందని తెలిపారు. ఈ బ్లాక్‌లో గ్రేడ్‘8 నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, మరో 40 నుంచి 50 సంవత్సరాల వరకు సింగరేణి అవసరాలను తీర్చగల సామర్థ్యం ఉందని చెప్పారు. సింగరేణి సమస్యలను తాను పలుమార్లు ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని, సంస్థకు మరిన్ని బొగ్గు బ్లాకులు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి వివరించానని కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుతం సింగరేణి ఎదుర్కొంటున్న పరిస్థితులకు బీఆరఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకారపూరిత నిర్ణయాలు, సింగరేణిని కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడమే సంస్థ పరిస్థితి దిగజారడానికి దారితీసిందని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆరఎస్ ప్రభుత్వం సింగరేణికి చేసిన మేలు ఏమిటో ప్రజలకు చెప్పాలని ఆయన సవాల్ విసిరారు.

## ఉద్యమకారుల గుర్తింపులో మరో కీలక అంకం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ఏర్పాటైన ఉన్నత స్థాయి 'తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ' సోమవారం రంగారెడ్డి, మహ బూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల క్షేత్రస్థాయి ఉద్యమకారులతో ముఖాముఖి సవిక్షా సమా వేశాన్ని నిర్వహించింది. ఉన్నత స్థాయి సమా వేశంలో కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు, సభ్యులు ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, విప్ అద్దంకి దయాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మోతె శోభన్‌రెడ్డి, ఎస్.రాములు నాయక్ తదితరులు హాజరై, మూడు జిల్లాల నుండి తరలి వచ్చిన పోరాటయోధుల సలహాలను సూచనలను స్వీకరించారు. సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, స్వరాష్ట్ర సాధనలో ఈ మడు జిల్లాల ఉద్యమకారులు అత్యంత కీలకమైన పాత్ర పోషించారని కొనియాడారు. రాజధాని నగరంతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో జరిగిన చారిత్రాత్మక ఆందోళనలు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్ విజయవంతం కావడానికి ఇక్కడి క్షేత్రస్థాయి శ్రేణులే వెన్నుముకగా నిలిచారని ప్యానల్ స్పష్టం చేసింది. ముఖాముఖి సంప్రదింపుల్లో జిల్లాల ప్రతినిధులు, ఉద్యమకారులు ఆత్మగౌరవాన్ని, భవిష్యత్తును రక్షించాలని కోరు తూ కమిటీ ముందు ఈ క్రింది ప్రధాన సంక్షే మ డిమాండ్లను ఉంచారు.

# కేంద్ర సహకారంతోనే అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)




భూసేకరణ ఒక కొలిక్కి వచ్చింది.. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని దాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉందన్నారు. తుమ్మిడిహట్టి, పోర్ట్ కనెక్టివిటీ, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్ పోర్ట్స్ కు సంబంధించిన అనుమతులు వీలైనంత త్వరగా పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. ఎంపిలతో భేటీలో రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. సమావేశంలో కాంగ్రెస్ ఎంపిలతో పాటు బిజెపి ఎంపిలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

**మూసీ పునరుజ్జీవానికి కేంద్రం నిధులు**

రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎంపీలకు రేవంత్ రెడ్డి తెలిపారు. మెట్రో రైలు విస్తరణకు కేంద్ర సహకారం అవసరమని, ఆర్ఆర్ఆర్‌కు భూసేకరణ కొలిక్కి వచ్చిందని, కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని ఆర్ఆర్ఆర్ పూర్తి చేయాలని అన్నారు. హైదరాబాద్‌కు ఐఐఎం వచ్చేలా బీజేపీ ఎంపీలు చొరవ చూపాలని, మూసీ పునరుజ్జీవానికి కేంద్రం నిధులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. మసీ పునరుజ్జీవానికి సంబంధించి కేంద్రం నుంచి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కోసం అనుమతులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. సాగునీటికి సంబంధించి తుంగభద్ర గేట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఆర్ పాటిల్ తో చర్చించాం. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఇవ్వాల్సి ఉంది. డిండి‘30 టీఎంసీలకు, పాలమరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు‘90 టీఎంసీలకు ఔక్షఅ ఇవ్వాల్సి ఉంది. 120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చు.గోదావరి, కావేరి నదుల అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుంది. కేంద్రం సహకరిస్తే కేంద్రం సహకరించిందని మేం నిరభ్యంతరంగా చెబుతాం.

**ఒప్పుకునేందుకు ఎలాంటి భేషజాలు లేవు**

తుమ్మిడిహెట్టి, పోర్ట్ కనెక్టివిటీ రోడ్డుకు అనుమతులు సాధించాలని, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. కేంద్రం సహకరిస్తే ఒప్పుకునేందుకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. గోదావరి, కావేరి అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుందిని, 120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చని వెల్లడించారు. కేంద్రం నుంచి సాధించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు.

**అనుమతులు, నిధులు రావడానికి కృషి చేయాలి**

పలు జాతీయ రహదారులకు అనుమతులు, నిధులు, ఇతర అనుమతుల సాధనలో పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎంపీలకు వివరించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ శాఖల వారీగా ఎంపీ అందజేసే అంశాలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయనే సమాచారాన్ని సిద్ధం చేసి ఎంపీలకు ఇప్పటికే అందజేశారు. వాటిపై ఇప్పటికే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్లి అనేకసార్లు విజ్ఞప్తి చేసినందున అనుమతులు, నిధులు రావడానికి కృషి చేయాలని ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

## విద్యార్థుల్లో కులవివక్ష దూరం

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను పెంచుతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించామని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పోర్నోగ్రఫీ నియంత్రణపై పిల్

- కోర్టు పరిధిలోకి రాదన్న సుప్రీం



న్యూఢిల్లీ, జులై13: దేశవ్యాప్తంగా పోర్నోగ్రఫీ నియంత్రణకు ప్రత్యేక జాతీయ విధానం రూపొందించాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. మైనర్లను అశ్లీల కంటెంట్ ప్రభావం నుంచి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక జాతీయ పాలసీని తీసుకురావాలని పిటిషనర్ చేసిన విజ్ఞప్తిని అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈ కేసు విచారణ సందర్భంగా అశ్లీల కంటెంట్ నియంత్రణ, దానికి సంబంధించిన విధానాల రూపకల్పన వంటి అంశాలు కోర్టుల పరిధిలోకి రావని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తరహా నిర్ణయాలు తీసుకోవడం పూర్తిగా ప్రభుత్వం, పార్లమెంట్, చట్టసభల అధికార పరిధిలోని అంశమని ధర్మాసనం పేర్కొంది. ప్రజాప్రయోజన అంశాలపై కోర్టులు అవసరమైన సందర్భాల్లో జోక్యం చేసుకోగలిగినప్పటికీ, కొత్త విధానాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం న్యాయవ్యవస్థ బాధ్యత కాదని అభిప్రాయపడింది. విధాన నిర్ణయాల విషయంలో కార్యనిర్వాహక, శాసన వ్యవస్థల అధికారాలను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

## కరువు పరిస్థితులపై ప్రశ్నిస్తే బూతులా?

(మొదటి పేజీ తరువాయి)

కరువు పరిస్థితులపై ప్రశ్నిస్తే బూతులా?

ఆ ముఖ్యమంత్రి కుర్చీ ఎందుకు? కేసీఆర్ హయాంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే.. ఇప్పుడు అది 8 గంట లకు పడిపోయింది. రుణమాఫీ పేరుతో దేవు ళ్ల విద ఒట్లు వేసి, తీరా గెలిచాక దేవుళ్లకే శఠ గోపం పెట్టారు. కౌలు రైతులకు ఇస్తామన్న రైతుబంధు ఎగ్గొట్టారు. 30 నెలల్లో రైతులకు 19వేల కోట్ల రూపాయల రైతుబంధు ఎగవే శారు. ఎలఐసీకి ప్రీమియం కట్టకుండా రైతు ల బీమా ఆపేశారు. డబ్బులు లేవని చెప్పే రేవంత్ రెడ్డి.. తన మనవడి కోసం ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టి వందల కోట్లు వృధా చేశాడు. ఇంట్లో పూరీలు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు కానీ.. డబ్బులు లేవంటూనే మసీ సుందరీకరణకు, ఫ్యూచర్ సిటీకి లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తున్నాడు. అందాల పోటీలకు వందల కోట్లు ఎక్కడివని హరీశ్ రావు ప్రశ్నించారు. బడులు తెరిచి నెల రోజులవుతున్నా పిల్లలకు పుస్తకాలు, యనిఫామ్స్ రాలేదు. సీఎం కమిషన్ల కక్కుర్తికి ప్రభుత్వ, గురుకుల పాఠశాలల పిల్లలు అవస్థలు పడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. 20 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ పిల్లల ఫీజు రీయింబర్స్ మెంట్ బంద్ పెట్టి వారి బతుకులను ఆగం చేస్తున్నాడని హరీశ్ రావ్ఫ ర్ అయ్యారు. ఏ స్కీం ఆగలేదు అంటున్న రేవంత్ రెడ్డి.. గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ, కేసీఆర్ కిట్, రైతుబీమా అన్నీ బంద్ పెట్టాడు. కేసీఆర్ మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి నీళ్లు ఇస్తే.. నేడు నారాయణఖేడ్ లో మడు రోజులకు ఒక్కసారి నల్లా వస్తోంది. నారాయణఖేడ్, ఆందోల్ ప్రజల సాగునీటి కోసం కేసీఆర్ గారు 'సంగమేశ్వర ? బసవేశ్వర' ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తే, రేవంత్ రెడ్డి ఆ పనులను బంద్ పెట్టించాడు. మసీ ముద్దు ? బసవేశ్వర వద్దా రేవంత్ రెడ్డి. ఈ జిల్లా మంత్రి ఏం చేస్తున్నట్టు..? ఇక్కడి ఎమ్మెల్యే ఎందుకు అడగటం లేదని ప్రశ్నించారు. బసవేశ్వరుని స్ఫూర్తితో త్వరలోనే భారీ పాదయాత్రకు శ్రీకారం చుడుతున్నామన్నారు హరీశ్ రావు. నారాయణఖేడ్ లోని బసవేశ్వర విగ్రహం నుండి సంగమేశ్వర ప్రాజెక్టు వరకు పెద్ద ఎత్తున పాదయాత్ర చేసి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. 117 సీట్లు గెలుస్తామని ప్రగల్భాలు పలుకుతున్న రేవంత్ రెడ్డి మాటలు నమ్మితే శంకరగిరి మాన్యాలు పట్టినట్టే.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 9 సీట్లు కూడా గెలవదు. ఈ సారి మెదక్ జిల్లాలో 10కి 10 ఎమ్మెల్యే స్థానాలు బీఆరఎస్‌వేనని స్పష్టం చేశారు.

## నరహంతకుడు రాజ్‌కుమార్ ఆత్మహత్య

రంగారెడ్డి, జూలై13 (వార్త వేదిక సూర్య):

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన షాబాద్ ఆరు హత్యల కేసులో నరహంతకుడు రాజ్‌కుమార్ (29) మృతిచెందాడు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలోని ఓ వెంచర్‌లో అతడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడిని రాజ్‌కుమార్‌గా నిర్ధారించారు. మృతదేహం పక్కన పాయిజన్ బాటిల్‌ను గుర్తించారు. నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఓ బాలికను వేధించిన వ్యవహారంలో తనపై పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్‌కుమార్ శుక్రవారం అర్ధరాత్రి ఉన్మాదిగా మారి నరమేధం సృష్టించాడు. తొలుత బాలిక తల్లి, నానమ్మలను కత్తిపోట్లతో కడతేర్చాడు. తర్వాత నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బాలికను గొంతుకోసి చంపేశాడు. అనంతరం ఇంటికెళ్లి భార్య, నిద్రిస్తున్న కన్న బిడ్డల గొంతుకోసి కర్కశంగా హతమార్చాడు. మొత్తం అరగంట వ్యవధిలో మడు ప్రాంతాల్లో ముగ్గురు మహిళలు, ఓ బాలిక, ఇద్దరు ముక్కుపచ్చలారని చిన్నారుల్ని కిరాతకంగా అంతమొందించాడు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు 14 ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. హైదరాబాద్ బెంగళూరు హైవేల్లోని హోటళ్లు, లాడ్జీలు, దా బాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. నిందితుడి కుటుంబసభ్యులు, సన్నిహితులను ప్ర శ్నించారు. ఈ క్రమంలో సోమవారం పెంజర్లలో రాజ్‌కుమార్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతికి ముందు రాజ్‌కుమార్ సెల్ఫీ వీడియో తీసు కున్నాడు. మృతదేహం పక్కన ఉన్న అతడి మొబైల్ ఫోన్‌లో ఈ వీడియోను గుర్తించినట్లు ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషి తెలిపారు. రాజ్‌కుమార్‌కు బెట్టింగ్ అలవాటు ఉందని.. దీనికోసం 16 సిమ్‌లు విని యోగించినట్లు చెప్పారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా అప్పుల బాధ తో జీవితంపై విరక్తి కలిగిందని.. ఓ అమ్మాయిని నమ్మి చాలా మోసపోయానని సెల్ఫీ వీడియోలో రాజ్‌కుమార్ పేర్కొన్నాడు. 2.26 సెకన్ల నిడివి గల ఈ వీడియోను మీడియా ప్రతినిధులకు సీపీ చూపించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీడియో రికార్డు చేసినట్లు తెలిపారు. ఆ కేసు హంతకుడు రాజ్‌కుమార్ మృతదేహం అతని మేనమామ ఊరు కొత్తూరు మండలం పంజర్ల లో లభ్యమైనట్లు చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ వెల్లడించారు. డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు సవిపంలోని ఓ వెంచర్‌లో అను మానాస్ప ద స్థితిలో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదే హాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ మృతదేహం రాజ్‌కుమార్‌దేనని డీసీపీ ధ్రువీకరించారు. రాజ్‌కుమార్ పాయిజన్ సేవించి ఆత్మహత్య చేసుకు న్నాడని డీసీపీ పేర్కొన్నారు. ఘటనాస్థలిలో పాయిజన్ బాటిల్ లభ్యమైందని తెలిపారు. ఆ ఆధారాలను సేకరించిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నారు. కాగా, షాబాద్ లో జరిగిన ఆరుగురి హత్యల ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా, ఈరోజు అతడి మృతదేహం లభ్యమైంది. సంచలనం సృష్టించిన ఆరు హత్యల కేసులో ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్‌కు సంబంధించిన పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. జూన్ 12న పోక్సో కేసులో కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో అతడు కోర్టులో చేసిన వాదనలు ఇప్పుడు చర్చనీ యాంశంగా మారాయి. బెయిల్ విచారణ సందర్భంగా.. తనపై నమోదైన పోక్సో కేసు తప్పుడు కేసు అని రాజ్‌కుమార్ కోర్టుకు తెలిపినట్లు సమాచారం. బాధిత బాలిక తండ్రి తన వద్ద అప్పు చేశాడని, ఆ డబ్బులు తిరిగి అడిగినందుకే తనపై కేసు పెట్టారని వాదించాడు. ఫిర్యాదు చేసిన రోజు తాను అక్కడే లేనని, ఆ సమయంలో భార్యతో కలిసి ఆస్పత్రికి వెళ్లి నట్లు కోర్టులో తెలిపాడు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం.. మైనర్ బాలికకు సం బంధించిన కేసు నమోదైన తర్వాత రాజ్‌కుమార్ కుటుంబంలో విభేదాలు మరింత పెరిగాయి. ఈ వ్యవహారం తర్వాత అతడి భార్య సరిత విడాకులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఇదే విష యంపై రాజ్‌కుమార్ తీవ్ర ఆగ్రహానికి గురై, పలు మార్లు సరితను చంపేస్తానని బెదిరించినట్లు విచార ణలో వెల్లడైనట్లు తెలుస్తోంది.

**అంత్యక్రియలపై సందిగ్ధం..**

రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో బాలిక సహా ఆరుగురిని అత్యంత దారుణంగా హత్య చేసిన హంతకుడు రాజ్‌కుమార్ మృతదేహం కొత్తూరు సవిపంలో లభ్యమైంది. నిందితుడు మృతదేహానికి సంబంధించిన పోస్టుమార్టం ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడంతో అంత్యక్రియలపై సందిగ్ధత నెలకొంది. ఈ కేసులో మృతురాలు సరిత తల్లిదండ్రులు కీలక డిమాండ్లు చేస్తున్నారు. తమ గ్రామంలోనే రాజ్‌కుమార్ అంత్యక్రియలు నిర్వహించాలని, అలాగే తమ కుమార్తె సరిత, ఇద్దరు మనవళ్ల సమాధుల కాళ్ల వైపు రాజ్‌కుమార్‌ను సమాధి చేయాలని కోరుతున్నారు. అయితే ఈ ప్రతిపాదనను రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులు అంగీకరించడం లేదు. మరోవైపు రాజ్‌కుమార్ స్వగ్రామమైన షాబాద్‌లో కూడా అంత్యక్రియలు నిర్వహించడానికి గ్రామస్థులు నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఎల్‌నినోను ఎదుర్కొందాం

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే సాగు చేసిన పంటలలో తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక సమర్పించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శాస్త్రవేత్తలు సూచించిన ప్రతి యాజమాన్య చర్యను క్షేత్రస్థా యిలో రైతులకు చేరవేసి, జిల్లాల్లో అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ అనుబంధరంగ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. తరువాత మా ట్లాడిన వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యమవడం వంటి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని జూలై 15, జూలై 30, ఆగస్టు 15 తేదీలను ప్రాతిపదికగా తీసుకుని మూడు దశల్లో రాష్ట్రవ్యాప్త కంటింజెన్సీ ప్రణాళిక రూపొందిం చినట్లు తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా జిల్లా వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసినట్లు చెప్పారు. జూలై 15వరకు వర్షాలు ఆలస్యమైతే 16.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు, జూలై 30వరకు ఆలస్యమైతే 13.82 లక్షల క్విం టాళ్లు, ఆగస్టు 15వరకు వర్షాభావ పరిస్థితులు కొనసాగితే 12.70 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని అం చనా వేసి ముందుగానే అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వర్షాభావ జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు, వ్యవ సాయ అధికారులు, శాస్త్రవేత్తలు సంయుక్తంగా పరిస్థితులను సవిక్షిస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాల్సిందిగా సూచించారు. శాస్త్రీయ విధానాలతో ఎల్‌నినోను ఎదుర్కోవాలని, దీనికి సంబంధించి రాష్ట్రంలో విధానాన్ని అమలు చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యామ్నాయ పంటల కార్యా చరణ ప్రణాళిక, పొలంలోనే నేల తేమ సంరక్షణ చర్యలు, పంటల వైవిధ్యీకరణ వంటి శాస్త్రీయ విధానాలను అమలు చేయాలని ఆదేశించారు. వాతావరణ, భూగర్భజలాలు, నీటిలభ్యత పరిస్థితులపై మండలాల వారీగా వారపు బులెటిన్ విడుదల చేయనున్నారు. ఎల్‌నినో పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవాలంటే వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని మంత్రి తుమ్మల అన్నారు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు సమన్వ యంతో ప్రతి వారం మండలాల వారీగా సమగ్ర వ్యవసాయ వాతావరణ బులెటిన్ విడుదల చేయాలని అధికారులను ఆదే శించారు. భూగర్భ జలాల లభ్యత, సాగునీటి పరిస్థితి, విద్యు త్ సరఫరా, పంటల స్థితి, రైతులు చేపట్టాల్సిన యాజమాన్య చర్యలతో పాటు నీటిపారుదల శాఖ ప్రాజెక్టుల క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో ఈ నెల, వచ్చే నెలకు సంబంధించిన వాతావరణ అంచనాలను విశ్లేషించి, ఆయా ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉండే నీటి నిల్వలు, ఖచ్చితమైన అంచనాలను కూడా బులెటిన్ లో పొందుపరచాలని మంత్రి స్పష్టం చేశారు. ఇక్రిశాట్‌లో జరిగిన సమీక్షలో శాస్త్రవేత్తలు వర్షాకాలం ఆలస్యంగా ప్రారం భమవడం, దీర్ఘకాలిక పొడి పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని పలు కీలక సూచనలు చేశారు. మడు దశ ల కంటింజెన్సీ ప్రణాళికలకు అనుగుణంగా అవసరమైన విత్త నాలను ముందుగానే సవికరించామని, మార్క్‌ఫెడ్, విత్తన సం స్థలు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ రైతు లకు ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు నేస్తం' కార్యక్రమంలో ఎల్‌నినో ప్రభావాలు, ప్రత్యామ్నాయ సాగు, నీటి యాజమాన్యం, నేల తేమ సంరక్షణ, వాతావరణ ఆధారిత వ్యవసాయ పద్ధతులు, శాస్త్ర వేత్తలు సూచించిన యాజమాన్య చర్యలపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి రైతు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునేలా వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో మార్గనిర్దేశర చేస్తారని చెప్పారు. ఎల్‌నినో ప్రభావం ఎంత తీవ్రంగా ఉన్నా రైతు నష్టపోకుండా అవసరమైన ప్రతి చర్య తీసుకుంటాం. శాస్త్రవేత్త లు సూచించిన ప్రతి వ్యవసాయ యాజమాన్య పద్ధతిని క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసి, వాటిని అమలు చేసే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకోవాలి. ప్రతి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం అన్ని విధాలుగా రైతుకు అండగా ఉంటుంది.' అని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో వ్యవసా యశాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, ఇక్రిశాట్ డిప్యూటి డైరెక్టర్ జనరల్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, హార్టిక ల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, కమిషనర్ కోఆపరేషన్ రాహు ల్ రాజ్, హాకా ఎండి చంద్రశేఖర్, గిడ్డంగుల శాఖ ఎండి లక్ష్మి, జితేష్ పాటిల్, అగ్రి, హార్టికల్చర్ యనివర్సిటీల వీసీలు జానయ్య, రాజిరెడ్డి, ఇక్రిశాట్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ హరికిషన్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమ్మక్క సాగర్‌పై ప్రభుత్వ దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

**అధికారుల పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**

ప్రాజెక్టుకు సంబంధించిన కీలక అంశాలపై నీటిపారుదల శాఖ అధికారులు మంత్రులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న నిర్మాణ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర నివేదికను అందించారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురవుతున్న సాంకేతిక అంశాలు, భూసేకరణ, అనుమతుల ప్రక్రియ తదితర అంశాలపై కూడా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ఎంతో కీలకమైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందించే విధంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం**

గోదావరి జలాలను వ్యవసాయ అవసరాలకు వినియోగించడం ద్వారా రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పేర్కొన్నారు. సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

**ప్రాజెక్టు అభివృద్ధిపై సమీక్ష**

మంత్రుల పర్యటన సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులు, రైతులకు అందించే ప్రయోజనాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన ఆదర్శ చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం

**రాజేంద్రనగర్, జులై 13 ( వార్త వేదిక సూర్య ) :**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శ కాలనీలో నూతనంగా ఎన్నికైన "ఆదర్శ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం (లిమిటెడ్)" పాలకవర్గ సభ్యులు సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అదేవిధంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్‌ను కూడా నూతన కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ?ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పున్న కృష్ణయ్య, ప్రముఖ నాయకులు కాశీగారి యాదగిరి, దొంత రాజులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు మరియు మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్‌కు పుష్పగుచ్ఛాలు (బొకేలు) అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన కార్యవర్గానికి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చేనేత కార్మికుల సంక్షేమానికి, సహకార సంఘం అభివృద్ధికి నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. చేనేత రంగానికి ఎల్లప్పుడూ తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ మర్యాదపూర్వక కలయికలో సంఘం ఉపాధ్యక్షులు పున్న నరేష్, కార్యదర్శి దోర్నాల పావని, కోశాధికారి ఏదిరే వెంకటేష్, మరియు పాలకవర్గ సభ్యులు పోగుల నరేష్, భూపతి కృష్ణ, కార్దసు రమేష్, మాసిని వనజ, గుజ్జరి బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రోంకి గూంజ్ కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలపై గళమెత్తిన ఎన్ఎస్‌యూఐ

### విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తాం

### తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ నాయకుడు గొల్ల జాన్

**కుత్బుల్లాపూర్, జూలై 13 (వార్త వేదిక సూర్య) :**






"భారత విద్యా వ్యవస్థ ఐసీయూలో ఉంది.. విద్యను కాపాడితేనే దేశ భవిష్యత్తు సురక్షితం" అంటూ విద్యార్థులతో ముఖాముఖి సమావేశం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు "ఛత్రోంకి గూంజ్" కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఐడీపీఎల్ ప్రాంతంలోని వైఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ నాయకుడు గొల్ల జాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, దేశ విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, పోటీ పరీక్షల నిర్వహణలో నెలకొన్న సమస్యలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత పన్నెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు పోటీ పరీక్షల్లో పదేపదే పేపర్ లీకులు చోటుచేసుకోవడం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో తీవ్రమైన జాప్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలో పేపర్ లీక్ ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయని, వేలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని అన్నారు. ఈ పరిస్థితుల్లో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత విషాదకరమని పేర్కొంటూ, ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీతో పాటు ఎన్ఎస్‌యూఐ, ఇండియన్ యూత్ కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఫ్రంటల్ విభాగాలు కలిసి "ఛత్రోంకి గూంజ్" ఉద్యమాన్ని కొనసాగిస్తున్నాయని తెలిపారు. విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

ప్రధాన డిమాండ్లు

పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, భద్రత కల్పించేలా పటిష్టమైన తనిఖీ వ్యవస్థతో బాధ్యతాయుత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి. పేపర్ లీక్ మాఫియాతో ఉన్నారని వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి. అన్ని పోటీ పరీక్షలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం ప్రతి ఏడాది ముందుగానే వార్షిక పరీక్షల క్యాలెండర్ విడుదల చేసి, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నియామక ప్రక్రియ పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జాతీయ సమన్వయకర్త మన్నె జీవన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాయకులు ఎం. సాయికిరణ్, సాద్విక్, ఇమ్మాన్యుయేల్, భానురెడ్డి, నవీన్, వికాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ సమావేశంలో విద్యా వ్యవస్థలో సంస్కరణలు, పోటీ పరీక్షల పారదర్శక నిర్వహణ, ఉద్యోగ నియామకాల వేగవంతం వంటి అంశాలపై చర్చలు జరిగాయి. విద్యార్థుల భవిష్యత్తును రక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# శివరాంపల్లి పాఠశాలలో ఘనంగా నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**రాజేంద్రనగర్, జులై 13 ( వార్త వేదిక సూర్య ) :**



పిల్లల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం చేపడుతున్న నులిపురుగుల నివారణ కార్యక్రమం శివరాంపల్లిలో విజయవంతంగా నిర్వహించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం శివరాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్) మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య అధికారులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి నులిపురుగుల నివారణ మాత్రలు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ ఈ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. మాత్రలు వేసుకోవడంతో పాటు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, ముఖ్యంగా భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులకు నులిపురుగుల వల్ల కలిగే నష్టాలు, నివారణో పాయాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను నాయక్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ, ఏఎన్ఎం శిల్ప, ఆశా వర్కర్ అంబిక తదితరులు పాల్గొన్నారు.

# 24వ తేదీలోపు ఎస్ఐఆర్ ఆన్‌లైన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలి



### - ఎంఆర్ఓ బొమ్మ రాములు

**రాజేంద్రనగర్, జులై 13 ( వార్త వేదిక సూర్య ) :**

ఈ నెల 24వ తేదీలోపు ఎస్ఐఆర్ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని ఎంఆర్ఓ బొమ్మ రాములు సంబంధిత అధికారులు, బీఎల్ఓలకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మండల కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువును దృష్టిలో ఉంచుకుని ప్రతి బీఎల్ఓ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. మండల పరిధిలోని ప్రతి ఓటరుకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓ తన పరిధిలోని ఓటర్లను వ్యక్తిగతంగా సంప్రదించి అవసరమైన వివరాలను సేకరించి, ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అవసరమైతే బీఎల్ఓలు పరస్పరం సహకరించుకుని పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుతం మండల కార్యాలయంలో కూడా ఎస్ఐఆర్ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ఎంఆర్ఓ తెలిపారు. నమోదు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పురోగతిని సమీక్షిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా వంద శాతం లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

# సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులే దేశ భవిష్యత్ నిర్మాతలు

### మండల విద్యా అధికారి శంకర్ రాథోడ్

### రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన ఉపాధ్యాయ శిక్షణ తరగతులు

### ఆరు మండలాల నుండి హాజరైన ఉపాధ్యాయులు

**రాజేంద్రనగర్, జులై 13 ( వార్త వేదిక సూర్య ) :**



సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు దేశ భవిష్యత్ నిర్మాతలని, వారు తరగతి గదుల్లో పరివర్తన తీసుకురావడం ద్వారానే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా సోమవారం సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుల మూడు రోజుల జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం (ఇంటిగ్రాటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ) ఘనంగా ప్రారంభమైంది. కార్క్రమానికి కోర్సు సమన్వయకర్తగా వ్యవహరించిన మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. ఉపాధ్యాయులు ఈ నెల 15 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో నూతన బోధనా పద్ధతులను నేర్చుకొని, విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యాశాఖ కల్పిస్తున్న ఈ శిక్షణా అవకాశాన్ని ఉపాధ్యాయులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణలో రాజేంద్రనగర్, చేవెళ్ల, మొయినాబాద్, గండిపేట, శంకరపల్లి, శేరిలింగంపల్లి మండలాలకు చెందిన సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వనరుల వ్యక్తులు జి.వెంకటేశ్వర్లు, మహీపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రమాదేవి, శ్రీశైలం, కరుణాకర్ తదితరులు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

# బాలానగర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి



### అపోహలను వీడి అధికారులకు సహకరించండి

### ప్రజలకు, రాజకీయ నాయకులకు కలెక్టర్ పిలుపు

### నియోజకవర్గం పరిధిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిబంధనల మేరకు ఎస్ఐఆర్ నిర్వహించాలని అధికారులకు ఆదేశం

**బాలానగర్, జూలై 13 (వార్త వేదిక సూర్య) :**

ప్రజల్లో ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర పరిశీలన) ప్రక్రియపై నెలకొన్న అపోహలను నివృత్తి చేయడం, ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ సోమవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలో గాంధీ విగ్రహం సమీపంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రక్రియ నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ, ఓటర్ల ధృవీకరణ, అనుసరిస్తున్న విధానాలపై అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లోనే కాకుండా రాజకీయ నాయకుల్లో కూడా కొన్ని అపోహలు, సందేహాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి అపోహలను తొలగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు అందించే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించి వారికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్హత కలిగిన ఒక్క ఓటరుకూ ఇబ్బంది కలగకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కూడా కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రజల్లో సరైన అవగాహన కల్పించడం, అపోహలను తొలగించడం, తప్పుడు ప్రచారాలకు తావివ్వకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం బూత్ స్థాయి అధికారులకు పలు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతి అర్హులైన ఓటరును చేరుకోవడం, అవసరమైన సమాచారం అందించడం, ఎలాంటి వివక్ష లేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించడం, ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించడం వంటి అంశాలపై ప్రత్యేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా మత్స్యకారుల కమిటీ ఉపాధ్యక్షుడు, బాలనగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజల్లో నెలకొన్న సందేహాలను తొలగిస్తూ, పారదర్శకంగా ఓటరు జాబితా సమగ్ర పరిశీలన చేపట్టాలన్న సందేశంతో జిల్లా కలెక్టర్ చేసిన ఈ పర్యటనకు స్థానికంగా ప్రాధాన్యం సంతరించుకుంది.




## ఇందిరా భవన్‌లో విజయవంతంగా మూడో రోజు ఏఐసీసీ నేషనల్ టాలెంట్ హంట్

**రాజేంద్రనగర్, జులై 13 ( వార్త వేదిక సూర్య ) :**

హైదరాబాద్‌లోని ఇందిరా భవన్‌లో నిర్వహిస్తున్న ఏఐసీసీ నేషనల్ టాలెంట్ హంట్ మూడో రోజు విజయవంతంగా కొనసాగింది. పార్టీకి సమర్థ వంతమైన ప్రతినిధులు, పరిశోధనా బృంద సభ్యులు, ప్రచార సమన్వయకర్తలను ఎంపిక చేసే లక్ష్యంతో ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ చిత్ర, టీపీసీసీ మీడియా ఌ కమ్యూనికేషన్స్ విభాగం చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. జోనల్ కోఆర్డినేటర్లు వాసిరెడ్డి నరేష్, గీతా ఐనాల, కర్ల ఉజ్వల్ రెడ్డి, బద్దం ప్రవీణ్ కుమార్ రెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. అభ్యర్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, రాజకీయ అవగాహన, మీడియా నిర్వహణ, పరిశోధనా దృష్టి, పార్టీ సిద్ధాంతాలపై అవగాహనను పరిశీలించారు. ప్రతిభ ఆధారంగా స్పోక్స్‌పర్సన్స్, రీసెర్చ్ టీమ్ సభ్యులు, పబ్లిసిటీ కోఆర్డినేటర్లుగా ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వసంత నగర్‌లో ఎస్ఐఆర్ పై అవగాహన శిబిరం

### హెల్ప్ డెస్క్‌ను పర్యవేక్షించిన డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస బాబు

**కూకట్‌పల్లి, జూలై 13 (వార్త వేదిక సూర్య)**



కూకట్ పల్లి నియోజకవర్గం వసంత్ నగర్ డివిజన్ లోని వసంత నగర్ సొసైటీ కార్యాలయం సమీపంలో సోమవారం ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ పై సహాయ శిబిరాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వసంత డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారు శ్రీనివాస బాబు పర్యవేక్షించారు. ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ, ఓటరు వివరాల నమోదును శ్రీనివాస బాబు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసంత డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారు శ్రీనివాస బాబు మాట్లాడుతూ డివిజన్ లో నివసిస్తున్న ప్రతి ఒక్క వ్యక్తి ఓటు నమోదు కావాలని, అదే సమయంలో స్థానికంగా కొంతకాలంగా లేని వారిని గుర్తించి, వారి ఓట్లను తొలగించాలని, ఎట్టి పరిస్థితుల్లో దొంగ ఓట్లు నమోదు చేయరాదని ఆయన బిఎల్ఓ లకు సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ నగర్‌లో మాస శివరాత్రి వేడుకలు

### భక్తిశ్రద్ధలతో శివారాధన, అన్నాభిషేకం

**బాలానగర్, జూలై 13 (వార్త వేదిక సూర్య) :**





కూకట్‌పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో ప్రతిష్ఠింపబడిన శ్రీ శ్రీ లక్ష్మీ విజయ గణపతి సహిత ఉమామహేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం చతుర్దశి సోమవారం, మాస శివరాత్రి, ఆరుద్ర నక్షత్రం సందర్భంగా అత్యంత వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం భక్తులతో కిక్కిరిసిపోగా, శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. సాయంకాల ప్రదోష కాలంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పరమేశ్వరునికి విశేష శివారాధన, అన్నాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సుగంధభరితమైన పుష్పాలతో స్వామివారిని అద్భుతంగా అలంకరించగా, ఆ దివ్య అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శివపార్వతుల దివ్య దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భక్తులకు మాస శివరాత్రి, ప్రదోష పూజల విశిష్టతను వివరించారు. భక్తితో శివారాధన చేసిన వారికి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, కుటుంబ సౌఖ్యం, సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. శివునికి అన్నాభిషేకం చేయడం అత్యంత పుణ్యప్రదమైన సేవగా భావిస్తారని, ఈ సేవ ద్వారా అన్నదాత సుఖీభవ అనే దైవానుగ్రహం లభిస్తుందని వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు పొందారు. భక్తుల "ఓం నమః శివాయ" నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో సాగి, నవజీవన్ నగర్ ప్రాంతంలో భక్తి భావాన్ని మరింత పెంపొందించాయి. స్థానిక భక్తులు, ఆలయ నిర్వాహకులు, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న స్వచ్ఛంద సేవకులు ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉమామహేశ్వర స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 55
మంగళవారం
14, జులై 2026

## బోనాల జాతర ఏర్పాట్లపై జోనల్ కమిషనర్‌కు మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక వినతి

సికింద్రాబాద్, జులై 13(వార్త వేదిక సూర్య)



రానున్న బోనాల జాతరను పురస్కరించుకొని మోండా డివిజన్ పరిధిలోని ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని కోరుతూ సోమవారం మల్కాజ్గిరి జోనల్ కమిషనర్ సంచి గంగోవర్ ను మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ...మోండా డివిజన్‌లోని ఆలయాల వద్ద ప్రత్యేక సానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అలాగే భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా దెబ్బతిన్న రహదారులకు ప్యాచ్ వర్కులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జోనల్ కమిషనర్ వినతిపత్రాన్ని స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బోనాల జాతర సందర్భంగా భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు సహకరించి ఎన్యూమరేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలి

### మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

బౌద్ధనగర్ (వార్త వేదిక సూర్య)



ప్రజలు సహకరించి ఎన్యూమరేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని ఎల్ఎన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ కార్యక్రమం సోమవారం కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని బౌద్ధనగర్ ఏఎంసీ మల్లికార్జున్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ మాట్లాడుతూ...ప్రజలు ఎన్యూమరేషన్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని అవసరమైన వివరాలను సక్రమంగా అందించాలని సూచించారు. ఫారాల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేలా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, బాకర్, ఇమ్రాన్, అంజాద్, అహ్మద్, నితేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఓయూ మాజీ రిజిస్టర్ ప్రొపెసర్ లక్ష్మినారాయణ అంత్యక్రియలు

### లిఅంతిమ యాత్రలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, కళాకారులు మిత్రులు ఉద్యమకారులు,బంధువులు అధ్యాపకులు గ్రామ ప్రజా ప్రతినిధులు

ఉప్పల్ జులై 13 (వార్త వేదిక సూర్య)



ఆదివారం రోజున సాయంత్రం అనారోగ్యం తో మృతిచెందిన ఉస్మానియా యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ డాక్టర్ ప్రొపెసర్ లక్ష్మి నారాయణ ఉప్పల్ బాగాయత్ లోని తన నివాసంలో భౌతిక కాయానికి పలువురు మిత్రులు, అధ్యాపకులు, కవులు,కళాకారులు, ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, బంధువులు, తన గ్రామ ప్రజలు, గ్రామ ప్రజా ప్రతినిధులు సిరిపురం సర్పంచ్ చీటకోరు సంపత్, మాజీ సర్పచ్ బస్వగాని ఉపేందర్ జనగాం జిల్లా నాయకులు బస్వగాని అనిల్ పలువురు నీవార్లు అర్పించారు. అనంతరం నాగోల్ లోని స్మశానవటిక వరకు అంతిమ యాత్ర కొనసాగింది అనంతరం అంత్యక్రియలు కొనసాగించారు

## ఆర్థిక సహాయం అందచేత

దేవరకొండ జులై 13( వార్త వేదిక సూర్య):-

సోమవారం రోజున నేరడ గొమ్మ మండలం ధర్మ రెక్య తండా బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి స్వల్ప ఓట్లు తేడాతో ఓటమి పాలైన బి ఆర్ ఎస్ పార్టీ ధర్మ రెక్య సర్పంచ్ అభ్యర్థి కే దావత్ చంద నాయక్ కు తండా నాయకులు ఆదేశానుసారం కొంత మొత్తం ఆర్థిక సాయం అందజేశారు స్థానిక సంస్థలు ఎన్నికలో తమ స్వంత ఆస్తులను అమ్ముకొని పోటీ చేసి స్వల్ప ఓట్లు తేడాతో పరాజయం పాలైన అభ్యర్థి చందా నాయక్ గారికి తిరిగి తమ జీవనం కొనసాగడం కోసం ఆటో ఇప్పించాలనీ తండా బీ ఆర్ ఎస్ పార్టీ కోరగా బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గారినీ కోరగా వారిని ఆదుకోవడం కోసం ఆటో కు అయ్యే దాంట్లో కొంత నగదును ఆయనకు అందజేసిన చేసినారు ధర్మ రెక్య తండా బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తండా ప్రజల చేతుల మీదుగా వారికి అందించడం జరిగింది అనంతరం రమేష్ గారిని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నేరడగొమ్మ బి ఆర్ ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, ఉమ్మడి పేర్వాల గ్రామ మాజీ సర్పంచ్ జాన్యనాయక్ ధర్మ రెక్య తండా మాజీ సర్పంచ్ చెన్న నాయక్, పేర్వల మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, అజ్మాపురం మాజీ సర్పంచ్ వి రామకృష్ణ, కేతవత్ ఫుల్ సింగ్ నాయక్, అనిల్, పేర్వాల గ్రామ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి

### 15 న మహా ధర్నాను జయప్రదం చేయండి : తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, సిపిఎం ఆధ్వర్యంలో జూలై 15 వ తేదీన ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాన్ని జయప్రదం చేయాలని, సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. సోమవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ, జిల్లా గ్రంథాలయం, మల్లు వెంకట నరసింహారెడ్డి విజ్ఞాన కేంద్రం లైబ్రరీ లో, పట్టణంలోని పలు వివిధ స్టడీ హాళ్లలో నిరుద్యోగుల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి మహా ధర్నాని జయప్రదం చేయాలని కోరుతూ, కరపత్రాలు పంచుతూ, ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. నేడు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశం మనది అని యువశక్తి సామర్థ్యాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని నిరుద్యోగ కోరల్లో చిక్కిన యువత భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ ఎరగనట్లు నిరుద్యోగ యువత ఆశలతో రాజకీయాలు చేస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టు వేస్తుందని విమర్శించారు. మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప కొత్త రిక్రూట్మెంట్లు లేవని అన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఆశలు, ఆకాంక్షలు వేలాదిమంది యువత త్యాగాలు, నిరుద్యోగుల ఆత్మబలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రము ఆవిర్భవించిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిందని ఉద్యోగాలు ఇవ్వకుండా ఇచ్చిన నోటిఫికేషన్లు కూడా పేపర్ లీకేజీలు పరీక్ష వాయిదాలు కోర్టు వివాదాలు సృష్టించేలా ఉండడంతో నిరుద్యోగుల్లో తీవ్రమైన ఆందోళన వ్యక్తం అయింది అని కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నిరుద్యోగ సమస్య నే ప్రధాన ఆయుధంగా ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై యూత్ డిక్లరేషన్ ప్రకటించడం జరిగింది. స్వయంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అశోక్ నగర్ లో నిరుద్యోగులతో మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే నిరుద్యోగుల బతుకు మారుతుందని భరోసా ఇచ్చారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి గొప్పలు చెప్పుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ, హాస్టల్లో మగ్గిపోతూ, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వమ్ము చేస్తుందని, నోటిఫికేషన్లు, రాక భవిష్యత్తుకు భరోసా లేక ఈ ప్రభుత్వంలో కూడా నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణం అభివృద్ధి యువత ఆశయాల పునాదులపైనే నిలిచింది. అట్లాంటి యువత భవిష్యత్తును రక్షించడం ప్రభుత్వ చారిత్రక బాధ్యత అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎం ఆధ్వర్యంలో జూలై 15 వ తేదీన హైదరాబాద్లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తుంది. ఈ మహా ధర్నాలో యువకులు పెద్ద ఎత్తున నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పట్టణ కార్యదర్శి దండంపెల్లి, సత్తయ్య, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, నాయకులు ఆకారపు నరేష్, బొల్లు రవీందర్, పోలే సత్యనారాయణ, మేడి కిరణ్ జంజిరాల శ్రీనివాస్, కిరణ్, అదిల్ తదితరులు పాల్గొన్నారు.

# వివోఏలకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలి




### పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయి : సి.హెచ్ లక్ష్మీనారాయణ

నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )

వివో ఏ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు సి. హెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ మండల సమాఖ్య కార్యాలయం ముందు వివో ఏ ల తో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం ఏపీఎం వినోద కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. వివో ఏ లను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ప్రభుత్వ హామీ ప్రకారం 18 వేల రూపాయల వేతనాన్ని నిర్ణయించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాల్లో ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి) ఒకటని అన్నారు. పథకాలు అమలు చేయడంలో వివో ఉద్యోగుల పాత్ర కీలకమని గుర్తు చేశారు. స్కీం వర్కర్ల అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని వారిని రెగ్యులర్ చేయాలని సిఐటియు పోరాటం చేస్తుందని వివరించారు. కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. కానీ కేంద్రంలో మోడీ ప్రభుత్వం రోజుకు 175/- రూపాయల చొప్పున నెలకు 4550/- చెప్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే ఐకెపి వివో ఏ లకు జీతం రూపాయలు ఐదువేలు చెల్లిస్తున్నారని అన్నారు. వారికి కనీస వేతనం 26000 ఇవ్వకపోయినా 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారి శ్రమను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కార్మికులకు కనీస వేతనాలు సవరిస్తూ ఉత్తర్వులు జారీచేసిందని అన్నారు. దాని ప్రకారం నైపుణ్యం లేని కార్మికులకు 14000/- కొంత నైపుణ్యం ఉంటే 15000/- రూపాయలు సెమీ స్కిల్ వర్కర్లకు 16000/- నైపుణ్యం ఉన్నవారికి 18 వేల రూపాయలు నిర్ణయించిందని గుర్తు చేశారు. ఈ జీవో ప్రకారం అయినా ఐకెపి వివోఏలు ట్యాబ్ లలో పనిచేస్తున్నారని, వివో ఏలు నైపుణ్యం ఉన్నవారైనందున 18,000/-రూపాయల జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు అది కూడా ఇవ్వడం లేదని అందుకే పాలకుల విధానాలను ప్రశ్నించాలని ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కొట్లాడకుండా సమస్యలు పరిష్కారం కాబోవని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి వివోఏలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లపల్లి మంగ, కాసర్ల సువర్ణ, వివోఏలు జె సంతోష, పి సంధ్య, యు శైలజ, బి యాదమ్మ, కె కవిత, పద్మ, నర్మదా, కే రాజేశ్వరి, ఎన్ కవిత, జి కృష్ణవేణి, డి ధనమ్మ, పార్వతమ్మ, సుచిత్ర, సంధ్య, కె మంగమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.






## ఎల్‌నినో ప్రభావం పై అప్రమత్తం..

### తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )

ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షపాతం లేకపోవడంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఉన్నందున జిల్లాలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ప్రతి రెండు వారాలకు ఒకసారి హాస్టళ్లు, పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేసి, వాటి నివేదికలను స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సమర్పించాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల యూనిఫాంను ఈ నెల 15వ లోగా రెసిడెన్సియల్ పాఠాశాలల బాలికలకు పంపిణీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ సోమవారం మొత్తం 105 దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖ కు 55, తక్కిన శాఖలకు 50 వచ్చాయి. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు ప్రజల వద్ద నుండి దరఖాస్తుల స్వీకరించారు.

## ప్రజానాట్యమండలి నాయకులు దాసరి శంకర్ మరణం ప్రజాకళలకు తీరనిలోటు

నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )



శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన పి ఎన్ ఎం నాయకులు దాసరి శంకర్ మృతదేహానికి వ్యకస సంఘం రాష్ట్ర నాయకులు బొజ్జ చిన్నవేంకులు, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బొడ్డుపల్లి వెంకటేష్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాసరి శంకర్ మరణం ప్రజా ఉద్యమాలకు, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థి ఉద్యమాల పట్ల ఆసక్తి పెంచుకున్న శంకర్, ఎస్ఎఫ్ఐలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నకిరేకల్ ప్రాంతంలో అనేక పోరాటాలు, ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజానాట్యమండలి కళాకారుడిగా ప్రజల్ని చైతన్యం చేశారు. అతి చిన్న వయసులోనే అనారోగ్యంతో ఆయన మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దాసరి శంకర్ కుటుంబ సభ్యులకు సీపీఎం, డివైఎఫ్ఐ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం వారికి కలగాలని ఆకాంక్షించారు.

ఈ అంతిమ యాత్ర లో సిపిఎం మండల కార్యదర్శి చలాకాని మల్లయ్య యాదాద్రి భువనగిరి పి ఎన్ ఎం జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ సిపిఎం, సీఐటీయూ జిల్లా ఉపధ్యక్షులు లకపాక రాజు,సీఐటీయూ జిల్లా నాయకులు వంటెపాక వెంకటేశ్వర్లు, అదిమల్ల సుధీర్, కే వి పి ఎస్ జిల్లా నాయకులు వంటెపాక కృష్ణ , గద్దపాటి సుధాకర్, వడ్డగాని మహేష్, దేశపాక రవి, ఉదయ్ కళకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే ప్రతి పోలీసు అధికారి లక్ష్యం

### యాదాద్రి జోన్-ఎ డీఐజీ డి.జోయెల్ డేవిస్

### శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు -- నేర నియంత్రణకు ముందస్తు చర్యలే విజయానికి మూలం

### ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి శాస్త్రీయ ఆధారాలతో విచారణ చేపట్టాలి

### నల్లగొండ జిల్లా పోలీసు శాఖ పనితీరు ప్రశంసనీయం -- ఇదే అంకితభావంతో సేవలు కొనసాగించాలి

నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )



యాదాద్రి జోన్-ఎ డి.ఐ.జి, డి.జోయెల్ డేవిస్, సోమవారం నల్లగొండ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి జిల్లా పోలీసు అధికారులతో సమగ్ర నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ జిల్లాలోని భౌగోళిక పరిస్థితులు,శాంతిభద్రతల పరిస్థితి, నేరాల ధోరణి, పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, బందోబస్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, ప్రజలకు అందిస్తున్న సేవలు, పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమగ్ర ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డీఐజీ డి. జోయెల్ డేవిస్ మాట్లాడుతూ, నల్లగొండ జిల్లా పోలీసు శాఖ పనితీరు అత్యుత్తమంగా ఉందని అభినందించారు. ఇదే క్రమశిక్షణ, అంకితభావం, ప్రజాసేవా దృక్పథంతో ప్రతి అధికారి విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన లక్ష్యంగా ఉండాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా వ్యవహరించాలని అన్నారు.

శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేస్తూ, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణే పోలీసు శాఖ అత్యున్నత బాధ్యత అని పేర్కొన్నారు. నేరాలు జరిగిన తరువాత స్పందించడం కంటే అవి జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే సమర్థవంతమైన పోలీసింగ్ అని చెప్పారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలకు దారితీసే పరిస్థితులను ముందుగానే గుర్తించి, సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో విలేజ్ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలతో నిరంతరం మమేకమై స్థానిక సమస్యలు, వివాదాలు, అనుమానాస్పద కదలికలపై ముందస్తు సమాచారం సేకరించి నేరాలను ప్రారంభ దశలోనే అరికట్టాలని ఆదేశించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, బైండోవర్ వ్యక్తులు, పాత నేరస్తులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, నైట్ పెట్రోలింగ్, నాకాబందీలు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, వాహన తనిఖీలు మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్లగొండ జిల్లా అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఇతర నేర కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంటెలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ అత్యంత కీలకమని పేర్కొంటూ, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ ఎవిడెన్స్‌ను సమర్థవంతంగా వినియోగించి దర్యాప్తు చేపట్టాలని సూచించారు. దర్యాప్తులో నాణ్యత పెరిగితేనే కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడతాయని, ప్రతి దర్యాప్తు అధికారి చట్టపరమైన అంశాలపై పూర్తి అవగాహనతో విచారణ నిర్వహించాలని తెలిపారు. ప్రస్తుతం వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రత, సోషల్ మీడియా నేరాలపై గ్రామాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అవగాహన, రోడ్డు భద్రత, మహిళల భద్రత అంశాలపై నిరంతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనల అమలులో ఎలాంటి రాజీ పడకుండా కఠిన చర్యలు



తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఎస్‌హెచ్‌ఓ ఒక సమర్థవంతమైన నాయకుడిగా తన పోలీస్ స్టేషన్‌కు దిశానిర్దేశం చేస్తూ, సిబ్బందిని సమన్వయం చేసుకొని నేర నియంత్రణలో తనదైన ముద్ర వేయాలని డీఐజీ సూచించారు. పారదర్శకత, జవాబుదారీతనం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, భవిష్యత్ పోలీసింగ్ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్పీ జిల్లా డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలతో సమావేశమై వారి పోలీస్ స్టేషన్ల పరిధిలోని నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతల నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఎస్‌బీ డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, డీటీసీ డీఎస్పీ నగేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,జిల్లా సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# అమరవీరుల త్యాగాలను గానం చేసినవాడు

# అరుణోదయ నాగన్న

### సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ,



**నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )**

సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, అరుణోదయ వ్యవస్థాపక సభ్యులు, విప్లవ సాంస్కృతిక ఉద్యమ నాయకుడు, అరుణోదయ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో బొమ్మిడి నగేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కామ్రేడ్ నాగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఎమర్జెన్సీ కాలంలో విప్లవోద్యమానికి ఆకర్షితులై నాటినుండి నేటి వరకు సాంస్కృతిక ఉద్యమంలో అలుపెరగని కృషి చేశారన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం అనేక ప్రజా కళారూపాలను, బుర్రకథలను, జానపదులను రచించడంమే గాకుండా స్వయంగా తానే పాడి ప్రజలను మేలుకొలిపారన్నారు. కామ్రేడ్ అరుణోదయ నాగన్న పాడిన పాటలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయ అన్నారు. సద్దాం హుస్సేన్, గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ అమర వీరులు ఎల్లన్న, బాటన్న, ముష్కి, కాచనపల్లి అమరవీరులు తో మొదలుపెట్టి రవన్న,లింగన్న వరకు అమరవీరులను ప్రజల గుండెల పై స్థిర స్థాయిగా నిలిచిపోయేలా పాటలు పాడారనీ అన్నారు. అరుణోదయ నాగన్న తుది శ్వాస వరకు సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడిగా కొనసాగరని తెలిపారు. పేదరికం అనారోగ్యంతో పోరాటం చేస్తూనే తన తుది శ్వాస వరకు విప్లవ ఉద్యమంలో పనిచేశారన్నారు. కామ్రేడ్ అరుణోదయ నాగన్న మరణం సాంస్కృతిక ఉద్యమానికి, విప్లవ ఉద్యమానికి తీరని లోటుని అన్నారు. నాగన్న ఆశయాలైన నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం ప్రజాయుద్ధ పంథా లో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నేడు దేశంలో మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలను వేగవంతం చేశాడాని అన్నారు. ప్రజల దోచి కార్పొరేట్ కు కట్టబెట్టడమే మోడీ ప్రభుత్వ అభివృద్ధి అని అన్నారు. పాసీజం వైపు వేగంగా దేశాన్ని నెట్టివేస్తున్నారని అన్నారు. ఈ విధానాలపై అరుణోదయ నాగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు బొంగరాల నర్సింహా, బొమ్మిడి నగేష్, పివైయల్ జిల్లా కార్యదర్శి బి. వి చారి, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు కల్లూరి అయోధ్య, ఐ ఎఫ్ టీ యూ జిల్లా నాయకులు రావుల వీరేష్, చింతల వెంకటరమణ, దాసరి నర్సింహా, కత్తుల చంద్రశేఖర్, పట్టణ నాయకులు బోల్లేపల్లి రామకృష్ణ, క్రాంతి, మామిడాల ప్రవీణ్, సుఖీందర్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో

**నల్గొండ టౌన్ జులై 13 వార్త వేదిక సూర్య**

నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల ఫిర్యాదులను స్వీకరించి,పరిశీలించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుంచి వచ్చిన మొత్తం 28 మంది బాధితులు భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, ఆర్థిక లావాదేవీలు, సివిల్ వివాదాలు, దర్యాప్తు పురోగతికి సంబంధించిన అంశాలపై తమ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రతి బాధితుడి సమస్యను విని ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కేసుల ప్రస్తుత స్థితిని తెలుసుకున్నారు. చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, నిర్దిష్ట కాలవ్యవధిలో ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై పురోగతిని పర్యవేక్షిస్తూ బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర, పారదర్శక, బాధ్యతాయుత పోలీసింగ్ అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.

## వి వో ఏల సమస్యలు పరిష్కరించి తక్షణమే న్యాయం చేయాలి

**దేవరకొండ జులై 13 (వార్త వేదిక సూర్య):-**



గత 25 సంవత్సరాలుగా గ్రామస్థాయిలో ఐకెపి విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్లు (వివోఏ) లుగా పనిచేస్తూ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అనేక కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు చేయడం లో కీలకపాత్ర వివో ఏలదేనని అధ్యక్షులు రమావత్ రాజు నాయక్ అన్నారు ఈ సందర్భంగా సోమవారం కొండమల్లేపల్లి మండల సమాఖ్య కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.వివో ఏలకు నెలకు 18 వేల జీతం చెల్లించాలని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు , 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం గ్రామ సంఘం నుండి వేతనాలు పెంచాలని అన్నారు. ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్, నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆదాయం లేని గ్రామ సంఘాలకు 20 లక్షల రూపాయ ల స్పెషల్ ఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. పని భారం ఎక్కువ కావడంతో చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన చెందారు. ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శారద, కోశాధికారి బి సంధ్య, వివో ఏ లు లలిత, స్వామి, భగుడు, బాబు, సరిత, అనిఫా, నాగమణి, లింగమ్మ, అంజమ్మ, ముత్యాలి, ధనలక్ష్మి, రాణి, లక్కు నాయక్, గిరి తదితరులు పాల్గొన్నారు

## గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన లక్ష్మీనారాయణ కు శుభాకాంక్షలు తెలిపిన డా. దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ జులై 13 (వార్త వేదిక సూర్య ):-**

గుడిపల్లి మండల పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన లక్ష్మీనారాయణ గారికి,అలాగే జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన బాధ్య నాయక్ గారికి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ డెలిగేట్ డ పిఎసిఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి కొండల్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలకృష్ణ చౌహన్ తదితరులు పాల్గొన్నారునూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు మరింత కృషి చేసి విజయవంతం కావాలని ఆకాంక్షించారు

## గుడి పల్లి జాతీయ నూలు పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గుడిపల్లి సర్పంచ్ కొండ్రెడ్డి రాజశేఖర్ రెడ్డి

**దేవరకొండ జులై 13 ( వార్త వేదిక సూర్య ):-**

జాతీయ నూలు పురుగుల నిర్మూలన దినోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందించడం జరిగింది. గుడిపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ ఈ మాత్రలు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టడం జరిగింది అందులో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిన గుడిపల్లి పీహెచ్ సి డాక్టర్ ప్రియాంక విద్యార్థిని విద్యార్థులందరికీ నూలు పురుగుల నిర్మూలన గురించి సంబంధించిన ట్యాబ్లెట్ ఆల్బెండజోల్ వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల ఎంఈఓ సముద్రాల శీనయ్య జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సెక్రెటరీ విజయ్ రెడ్డి, గుడిపల్లి గ్రామ ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ మోపురి ఆంజనేయులు, వడ్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆశ వర్కర్లు,పీహెచ్ సిబ్బంది గోవిందు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట టిడబ్ల్యూజేఎఫ్ ధర్నా

### కలెక్టర్ బి. చంద్రశేఖర్‌కు వినతి

**నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )**

జర్నలిస్టుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఎండీ అయూబ్ జిల్లా కార్యదర్శి ఎండీ సాదత్ అలి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎండీ అయూబ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్నప్పటికీ, వారి సంక్షేమం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కులను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా కార్యదర్శి ఎండీ సాదత్ అలి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి, కంట్రిబ్యూషన్ మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలని అన్నారు.



ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను యుద్ధప్రాతిపదికన కేటాయించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఉచిత ఆర్టీసీ, మెట్రో పాసులు మంజూరు చేయడంతో పాటు, రాత్రి వేళల్లో విధులు నిర్వహించే మహిళా జర్నలిస్టులకు కార్యాలయం నుంచి ఇంటి వరకు సురక్షిత ఉచిత రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కరోనా సమయంలో రద్దు చేసిన రైల్వే పాస్ సౌకర్యాన్ని పునరుద్ధరించేందుకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జర్నలిస్టుల సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు పుప్పల మట్టయ్య, గుండాల యాదగిరి, వాడపల్లి రమేష్, మంద సైదులు, శివ కృష్ణ రామకృష్ణ, జిట్ట రమేష్, ఉమ మహేశ్వర్, రవి కుమార్, రఫీక్ ఖాన్, రవీందర్, క్రాంతి కుమార్ వెంకన్న, మురళి పంచలింగం పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



### బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవి గౌడ్

**నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )**

ఖాజీరామారం లోని 276 వ పోలింగ్ బూత్ వద్ద నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవి గౌడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు తమ వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు.

అదేవిధంగా, చిరునామా మార్పు,పేరు సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలను కూడా ఈ కార్యక్రమంలో పూర్తి చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా ఖచ్చితంగా ఉంటేనే ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యం మరింత బలోపేతంగా ఉంటుందని తెలిపారు.

ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమతో పాటు పరిసర ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.మన ఓటు -- మన హక్కు, మన పేరు -- ఓటరు జాబితాలో ఉండాలి. బలమైన ప్రజాస్వామ్యం కోసం ప్రతి ఒక్కరూ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో బిఎల్వో చింత రవి,వార్డు సభ్యులు సుంకరి మహేష్ , బుర్రి మహేష్ పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం తిమ్మాపురంలో సర్ -2026కు కాంగ్రెస్ వేగం

### ఇప్ప బస్వారెడ్డి నాయకత్వంలో ఇంటింటికీ ఎమ్యునరేషన్

### బి ఎల్ ఎ పంబాల పర్వతాలు ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రం--202లో ముమ్మర ఆన్‌లైన్ నమోదు

**దేవరకొండ జులై 13 ( వార్త వేదిక సూర్య ):-**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ )-2026 కార్యక్రమంలో భాగంగా నేరడగొమ్ము మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని పోలింగ్ కేంద్రం--202 పరిధిలో ఎమ్యునరేషన్ ఫారాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచనల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాంకునావత్ బిక్కు నాయక్, నేరేడుగొమ్ము క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీ గిరి యాదయ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప బస్వారెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను స్వయంగా కలిసి సార్ -2026 ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎమ్యునరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నారు. గత రెండు రోజులుగా మందకొడిగా సాగిన నమోదు ప్రక్రియకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి వేగం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఇప్ప బస్వారెడ్డి మాట్లాడుతూ, “ఓటు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. భవిష్యత్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ప్రస్తుతం జరుగుతున్న సార్ -2026 ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా ఎమ్యునరేషన్ ఫారాన్ని సమర్పించాలి. ఒక్క అర్హుడి పేరు కూడా ఓటరు జాబితా నుంచి మిస్ కాకుండా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోంది” అని అన్నారు. అనంతరం బూత్ లెవల్ ఏజెంట్ ( బి ఎల్ ఏ ) పంబాల పర్వతాలు ఆధ్వర్యంలో ఓటర్ల వివరాలను సేకరిస్తూ, అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలించి అక్కడికక్కడే ఎమ్యునరేషన్ ఫారాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నారు. ఈ సందర్భంగా పంబాల పర్వతాలు మాట్లాడుతూ, “తిమ్మాపురం పోలింగ్ కేంద్రం పరిధిలో మిగిలిన అతి కొద్ది మంది ఓటర్ల ఎమ్యునరేషన్ ఫారాల నమోదును రేపటిలోగా పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య పరిరక్షణకు అత్యంత కీలకం” అని తెలిపారు.



## పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ డ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

### ఈ నెల 14 న రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల బంద్ ఎబివిపి

**నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )**

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రేపు నిర్వహించే కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలని నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎబివిపి నాయకుడు రమావత్ కోరారు.. నల్లగొండలో మీడియాతో మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రంలో విద్యకు ఆధారమైన ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని ప్రభుత్వం తీసి వేసే కుట్ర చేస్తుందని, గత మూడు సంవత్సరాలుగా 10 వేల కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయకుండ విద్యార్థులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు... విద్యార్థులు దోస్త్ ద్వారా అడ్మిషన్లు పొంది కళాశాలల్లో రిపోర్టింగ్ కోసం వెళితే ప్రభుత్వ కళాశాలలు కూడా విద్యార్థుల నుండి ముందే ఫీజు వసూలు చేస్తున్నాయని దీని కారణంగా పేద విద్యార్థులు ఫీజులు కట్టుకోలేక విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ వైఖరిని మార్చుకొని పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.. పెండింగ్ పీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదలకై ఈ నెల 14 న రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మీడియట్ నుండి యూనివర్సిటీ స్థాయి వరకు కళాశాలల బంద్ విజయవంతం చేయాలని కోరారు.

## బిసి విద్యార్థులకు బిసి కళాశాల వసతి గృహం (జి) లో అడ్మిషన్ ఇవ్వని వార్డెన్ ను తొలగించాలి

### చదువుకుంటానని వచ్చిన ప్రతి విద్యార్థి కి హాస్టల్ లో వసతి కల్పించాలి

### ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

**నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. నల్గొండ పట్టణం కు మారు మూల ప్రాంతాల నుండి వస్తున్న పేద, మధ్యతరగతి, వెనుక బడిన తరగతుల బీసీ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం పట్టణం లో డిగ్రీ కళాశాల, ఇంటర్మీడియట్ కళాశాల, పాలిటెక్నిక్, పీజీ కళాశాలలో పై చదువులకు వస్తున్న విద్యార్థులు పేద మధ్యతరగతి విద్యార్థులకు బిసి కళాశాల బాలికల వసతి గృహం (జి) లో 130 అడ్మిషన్లకే ఫుల్ అయిపోయినాయని వార్డెన్ సునీత రెడ్డి తెలిపారని, దామర చర్ల, వీర్ల పాలెం నుంచి వచ్చిన విద్యార్థినీలను వెనక్కి పంపించిన బీసీ బాలికల కళాశాల వసతి గృహ (జి) అధికారి పై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వము ఒకవైపు విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకురావాలని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సంక్షేమ వసతుల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచితే వసతి గృహ అధికారుల తీరు అందుకు భిన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న రీతిలో బిసి కళాశాల బాలికల (జి) వసతి గృహాధికారి తీరు ఉందని అన్నారు. చదువుకుంటాను అని వచ్చిన ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్లో అడ్మిషన్ వసతి కల్పించాలని లేనిపక్షం లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు పూనుకుంటామని హెచ్చరించారు.

## చందన పల్లి చెత్త డంపింగ్ యార్డు పొగతో సమీప గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**నల్లగొండ బ్యూరో, జులై 13 (వార్తా వేదిక సూర్య )**

నల్లగొండ మండలం చందన పల్లి లో మున్సిపల్ చెత్త డంపింగ్ యార్డులో చెత్త దహనం చేయడం తో భారీగా పొగ వ్యాపించింది. సమీపం లోని చందన పల్లి,ఖాజీరామారం, ఎస్. టి కాలనీ శేషమ్మ గూడెం, థానేదార్ పల్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. నల్లగొండ లోని 48 వార్డుల చెత్తను నిత్యం వందల ట్రాక్టర్ల లో తరలించి చెత్తను తగలబెడితే వెలువడే పొగ తో ఊపిరి ఆడటం లేదని వాపోయారు. చిన్న పిల్లలు, వృద్ధులు దగ్గు తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.చెత్తడంపింగ్ యార్డు లో చెత్తను తగలబెట్ట కుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అధికారులను స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి

**నాగర్ కర్నూల్ జులై 13 ( వార్తా వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి వార్ల వెంకటయ్య మాట్లాడుతూ ఎల్ నీ నో ప్రభావం వలన రాష్ట్రంలో వర్షపాతం తక్కువ శాతం నమోదు కావడం వలన వర్షాలు లేక రైతులు వేసుకున్న విత్తనాలు పత్తి,జొన్న , కందులు, ఆముదాలు, వేరుశనగ విత్తనాలు మొలకెత్తక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తీవ్రంగా నష్టపోయారని దీనిపైన ప్రభుత్వము అగ్రికల్చర్ ఏవో మరియు ఏఈఓ ల ద్వారా గ్రామాలలో రైతుల పొలాలను పరిశీలించి ఒక ఎకరాకు 8 వేల రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం రైతులకు చెల్లించాలని వార్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. అంతేగాక ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు వేసుకున్న పత్తి,జొన్నలు,కందులు. వేరుశెనగ మక్కలు తదితర మెట్ట మంటలు విత్తనాలను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బిజ్జ శ్రీనివాసులు కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ మెంబర్స్ యం.నరేందర్ రెడ్డి,కొంకరి శ్రీనివాసులు,వి. నరేందర్ రెడ్డి,గొడుగు విష్ణు వేనపల్లి రవీందర్, కనుకు కృష్ణయ్య,టి శ్రీనివాసులు పాల్గొన్నారు.



## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**కొల్లాపూర్ జులై 13( వార్తా వేదిక సూర్య ) :**
చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు ఏఎన్ఎం జయమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు , సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న , మాజీ సర్పంచ్ జంగ బిచపల్లి యాదవ్ పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రాలను పంపిణీ చేస్తూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు వారికి ఈ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వలన నులిపురుగుల భారీ నుండి రక్షించబడతామని పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గారు సర్పంచ్ , మాజీ సర్పంచ్ ఏఎన్ఎం ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 13(వార్త వేదిక సూర్య):**



మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏనుగొండ నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న చెన్నారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ముంత యాదయ్య మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ సతీమణికి రూ. 10,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో కూడా నారాయణ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీపీటీసీ నర్సిములు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోవు మల్లేష్, రవి, రామకృష్ణ, సిద్ధు, శివ, గొల్ల మల్లేష్, కేశవులు, మహేష్, ఏనుగొండ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీని ప్రకటించాలని జులై 14న ధర్నా

**కొల్లాపూర్ జులై 13 ( వార్తా వేదిక సూర్య ) :**
పెండింగ్లో ఉన్న ఆరు డీఏలను వెంటనే చెల్లించి, పీఆర్సీ అమలు చేయాలని తపస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి శశివర్ధన్ డిమాండ్ చేశారు. ఈ నెల 14న జిల్లా కేంద్రంలోని మర్రికుంట ధర్నా చౌక్లో శాంతియుత ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులంతా అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఖాళీ పోస్టులతో విద్య బలోపేతం

**కొల్లాపూర్ జులై 13 ( వార్తా వేదిక సూర్య ) :**
ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర వసతులు, ఉపాధ్యాయుల ఖాళీలతో విద్య బలోపేతం ఎలా సాధ్యమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అజయ్ ప్రశ్నించారు. అమరచింత మండలం మస్తీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన, 101 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో హిందీ, గణితం ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొంటూ వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:

**కొల్లాపూర్ జులై 13 ( వార్తా వేదిక సూర్య ) :**



కొత్తకోటలో ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయ వంతం చేయాల ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రారం భోత్సవం, 9, 10 తరగతుల విద్యార్థులతో సీఎం ముఖాముఖి కార్యక్రమంపై మీూా మధుసూదన్ రెడ్డి, ఎస్పీ సునీతా రెడ్డిలతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. వేదిక, బారికేడ్లు, తాగునీరు, విద్యుత్, హెలిపాడ్ భద్రతలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

## ఈనెల 15న దివిటిపల్లి ఐటీ పార్క్‌లో సి క్యూ పి ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి రాక...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 13 (వార్త వేదిక సూర్య ):**
మహబూబ్‌నగర్ నగరంలోని దివిటిపల్లి ఐటీ పార్క్‌లో అమరరాజా గిగా కారిడార్ పరిధిలో ఏర్పాటు చేసిన కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్ (సి క్యూ పి ) ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 15న హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వ విప్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి సోమవారం స్వయంగా పరిశీలించారు.

ముఖ్యమంత్రి హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలం, సభా వేదిక, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరరాజా గిగా కారిడార్‌లో ఏర్పాటు చేసిన సి క్యూ పి ప్రాజెక్ట్‌తో మహబూబ్‌నగర్‌లో ఐటీ, పారిశ్రామిక రంగాలకు మరింత ఊతం లభిస్తుందని, స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్‌ను భవిష్యత్తులో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అమరరాజా బ్యాటరీ యూనిట్ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కి బిఎస్పీ ఆధ్వర్యంలో వినతి

**ఎస్ఐర్ ముగింపు తేదీని పొడిగించాలి,**

**జిల్లాలో విద్యా శాఖపై పూర్తి స్థాయి సమీక్ష సమావేశం చేపట్టాలి,**

**అత్యవసర సేవలు అందిస్తున్న 108 సిబ్బందికి మానవత్వంగా జిల్లా కేంద్రంలో ఒక గది కేటాయించాలి.**

**కేజీబీవీ,ఎస్ఓఎస్ మరియు సిబ్బంది బదిలీలు చేపట్టాలి,**



**నాగర్ కర్నూల్ జులై 13 ( వార్తా వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లాలోని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కి బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఇ నెల 24 వరకూ ఓటర్లకు ఇచ్చిన ఎస్ఐఆర్ గడువు ముగుస్తుంది కాబట్టి అత్యధిక ఓటర్లు నిరక్ష్యరాస్యులని వారి ఫామ్ వారు నింపడానికి ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని, అట్లాగే 2002 ఓటర్ లిస్ట్ జన బహుళ్యంలో అందుబాటులో లేకపోవడం, జిల్లాలో ఎక్కువ మంది ప్రజలు వలసలు వెళ్లారని, ఉద్యోగస్తులపై విపరీతమైన ఒత్తిడి ఉండటం వలన, ఇంకా ఇతరత్ర కారణాల వలన గడువులోపు ప్రజలు ఫామ్స్ ఇవ్వకపోతే ఓటు హక్కు కోల్పోవాల్సి వస్తుందని కావున ముగింపు తేదీని పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు జిల్లా కలెక్టర్ ద్వారా విన్నవించారు. అట్లాగే నాగర్ కర్నూల్ మెయిన్ రోడ్డుపై గల టీఎన్జీవో ఎస్ భవనం పక్కన నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో ప్రయివేట్ వ్యక్తులు అనధికారికంగా నిర్మాణాలు చేపడుతున్నారని కావున అట్టి అక్రమ నిర్మాణలపై విచారణ చేప్పట్టి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అవ్వకుండా చూడాలని అన్నారు.అట్లాగే 24/7 అత్యవసర విధులు నిర్వహించే 108 సిబ్బందికి గతంలో ఎంపీడీవో కార్యాలయంలో గది ఉండేదనీ, కానీ గత కొన్ని నెలలుగా ఎక్కడ గది సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున మానవత్వక రూపంగా వారికి గది సౌకర్యం కల్పించాలని కోరారు. అట్లాగే మొన్న అమ్రాబాద్ ఆశ్రమ పాఠశాలలో 27 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిషన్ అయిందనీ, గత విద్యా సంవత్సరం కూడా వివిధ ప్రభుత్వ హాస్టళ్ళు – గురుకులాల్లో ఫుడ్ పాయిషన్ అయిందని, ఈ విద్యా సంవత్సరం అలా జరగకుండ ముందు జాగ్రత్తగా అన్ని సంక్షేమ శాఖల ఎస్సీ ఎస్టీమరియు మైనారిటీ హాస్టళ్ళ జిల్లా అధికారులు, వార్డెన్స్, కేజీబీవీ ఎస్ఓలు మరియు సంక్షేమ శాఖల గురుకులాల ప్రిన్సిపాల్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించాలని కోరడం జరిగింది. అట్లాగే జిల్లాలో ఉన్న కేజీబీవీ ఎస్ఓలు ఓకే దగ్గర 10సం.రాలకు పైబడి విధులు నిర్వహించడం వలన – విధుల్లో పూర్తిస్థాయి నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. సిబ్బందికి జిల్లా స్థాయిలో లేదా డివిజన్ స్థాయిలో పూర్తి స్థాయి బదిలీలు చేయాలనీ కోరడం జరిగింది. ఇ కార్యక్రమంలో బిఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ సి.కళ్యాణ్, జిల్లా కార్యదర్శి బి.దాస్, పార్టీ నాయకులు కాకునూరి మధు, నాగరాజ్, బాలరాజు, అర్జున్, బీవీఫ్ అసెంబ్లీ కన్వీనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.1,775.51 కోట్లతో రహదారుల పనులకు శ్రీకారం

**రహదారుల ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యం:**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి..**



**మహబూబ్ నగర్ బ్యూరో జులై 13(వార్త వేదిక సూర్య ):**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రూ. 1,775.51 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారుల విస్తరణ, పటిష్టీకరణ మరియు మరమ్మత్తు పనులకు సోమవారం మక్తల్ పట్టణంలో శంకుస్థాపన జరిగింది. మహబూబ్‌నగర్ సర్కిల్ పరిధిలోని మహబూబ్‌నగర్ ప్యాకేజీ--1 పనులను హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (ఎచ్ ఏ ఎం ) విధానంలో చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్యాటక--సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రహదారుల ద్వారానే ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు. మెరుగైన రహదారులతో గ్రామాలు, పట్టణాలు పరస్పరం అనుసంధానమై వ్యాపారం, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యంగా రహదారుల అభివృద్ధి ద్వారా సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయిన అనంతరం ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు పరిశ్రమలు, వ్యవసాయం, వాణిజ్య రంగాలకు కూడా గణనీయమైన ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ఫేజ్--1 కింద నాలుగు ప్రధాన ప్యాకేజీలుగా ఈ పనులు అమలు కానున్నాయి. ఈ ప్రాజెక్టులతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ ఎస్. ప్రియాంక కర్ణన్, మక్తల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వాకిటి మానస హన్మంతు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యలు ఆలకించిన జిల్లా ఎస్పీ డి. జానకి



**ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి సంబంధిత అధికారులకు ఆదేశాలు...**

**ప్రతి అర్జీపై చట్టపరంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచన...**


**బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసు శాఖ లక్ష్యమని స్పష్టం...**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 13(వార్త వేదిక సూర్య )**
ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, వినతిపత్రాలను జిల్లా ఎస్పీ డి. జానకి, సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో స్వయంగా స్వీకరించారు. బాధితులు వివరించిన సమస్యలను ఓర్పుగా విన్న ఎస్పీ, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్న ఎస్పీ, సమస్యల స్వభావాన్ని బట్టి చట్టపరమైన విధానంలో వెంటనే చర్యలు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి చట్ట ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.


# కొత్తకోట పట్టణానికి 15 వ తేదీన విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**బాలికల పాఠశాల ప్రారంభోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ,ఎమ్మెల్యే**

**మహబూబ్ నగర్ జులై 13 ( వార్తా వేదిక సూర్య ) :**



కొత్తకోట పట్టణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎస్పీ తదితర అధికారులతో కలిసి విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తూ, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి విద్యా శాఖను తన వద్దనే పెట్టుకుని, గత ప్రభుత్వంలో విధ్వంసమైన విద్యా శాఖలో సమూల మార్పులు తీసుకొస్తున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తూ,మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు ఎఐ పరిజ్ఞానాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని, ఏఐ కోర్సులు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమెజాన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది సాంకేతిక నైపుణ్యాలు అలవడేలా డిజిటల్ లెర్నింగ్, మరియు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారు. మన నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, నెక్స్ట్ అకాడమిక్ ఇయర్ కల్లా స్కూల్ నిర్మాణం పూర్తయి, క్లాసెస్ ప్రారంభమవుతాయి. గత ప్రభుత్వం విద్యాశాఖను పట్టించుకోలేదు, గత ప్రభుత్వంలో..ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయి. కొత్తకోట పట్టణంలో బాలికల పాఠశాల ఎంతో అధ్వాన పరిస్థితిల్లో ఉండేది, కేవలం రెండు తరగతి గదులు మాత్రమే ఉండేవి, అవి కూడా పెచ్చులు వుడుతుండే.. చెట్ల కింద విద్యార్థులు చదువుకునే పరిస్థితులు ఉండే, మూత్రశాలలు సైతం లేవు. ఆ పరిస్థితులు చూసి, ఆనాడు స్కూల్ నిర్మిస్తామని మాటిచ్చాం. ఇచ్చిన మాట మేరకు.. సిఎస్ ర్ నిధులు మరియు, కొందరి దాతల సహకారంతో గర్ల్స్ హై స్కూల్ భవనాన్ని నిర్మించాం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభించుకోబోతున్నాం. స్కూల్ కు సంబంధించిన చిన్న కార్యక్రమానికి ఆహ్వానమిస్తే, ఆహ్వానానికి స్పందించి వెంటనే ముఖ్యమంత్రి విచ్చేస్తున్నారంటే,విద్యాకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. బుధవారం 15వ తారీఖున ముఖ్యమంత్రి ఉదయం 11:30 అమర్ రాజా రెండో యూనిట్ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారు, అక్కడి నుండి బై రోడ్డు ద్వారా కొత్తకొట కు మధ్యాహ్నం 1:30 గంటలకు చేరుకుని, బాలికల పాఠశాలను ప్రారంభిస్తారు.ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా, పాఠశాల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి గపాల్గొని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో ముఖ్యమంత్రి మమేకమవుతారు.



## మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్



## కుటుంబ సభ్యుల సమక్షంలో డ్రంక్ అండ్ డ్రైవ్ బాధితులకు కౌన్సెలింగ్...

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 13(వార్త వేదిక సూర్య ):**
మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అవగాహన, కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు సోమవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 25 మంది వాహనదారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాలతో చెలగాటమని, దీనివల్ల వాహనదారులతో పాటు అమాయకుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ఇటువంటి నిర్లక్ష్య చర్యల వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. కౌన్సెలింగ్ అనంతరం ఉల్లంఘనదారులు భవిష్యత్తులో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ మద్యం సేవించి వాహనాలు నడపబోమని హామీ ఇచ్చారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రజలు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ప్రతిభకు పట్టం కట్టిన గోనయో ఫౌండేషన్.. మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 13(వార్త వేదిక సూర్య ):**
గోనయో ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివి ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘనంగా ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఇఓ మంజులా దేవి మాట్లాడుతూ, జీవితంలో ఎన్నో ఆటంకాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ గిరీష్ మాట్లాడుతూ, చదువొక్కటే జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధమని, విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణను అలవర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. డా. కొండపల్లి స్వామి మాట్లాడుతూ, ప్రతిభ ఉన్న వారికి పేదరికం ఎప్పుడూ అడ్డంకి కాదని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. జడ్చర్ల ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ, గోనయో ఫౌండేషన్ విద్యారంగంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బ్యాగులు, భగవద్గీత ప్రతులు అందజేసి శాలువాలతో సన్మానించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రులు, గురువులు, పాఠశాల, గ్రామం, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోనయో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ చారి, 3టీ టీవీ సీఈఓ కడమంచి చెన్నయ్య, సూరిబాబు గౌడ్, ఏబీవీపీ బాల్‌రాజ్, రాజేష్ ముదిరాజ్, సాంబశివరావు, మణికంఠ, నర్సింగ్ నాయక్, నర్సింలు ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, రవీందర్ తోట, ఆకాష్, రమేష్ వారణాసి, శ్రీధర్, సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ

**మహబూబ్ నగర్ బ్యూరో,జూలై 13(వార్త వేదిక సూర్య ):**
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేసి, వాటిని వైద్య సూచనల మేరకు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, బి. మల్లేష్, కె. వెంకటయ్య, ప్రీ-ప్రైమరీ స్కూల్ టీచర్ దాసరి వసంత, ఆశా వర్కర్ కావలి మంజుల, ప్రీ-ప్రైమరీ స్కూల్ ఆయా శిరీషతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మీనాబరం శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**నాగర్ కర్నూల్ జులై 13 (వార్తా వేదిక సూర్య ) :**
జడ్చర్ల మండల పరిధిలోని ఆల్వాన్ పల్లి గ్రామంలో గల ప్రాచీన ప్రసిద్ధి గాంచిన మీనాబరం శివాలయంలో ప్రత్యేక సోమవారం సందర్భంగా శ్రీ మీనాంబరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ శివుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగాలని, ప్రజల సేవలో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ను శాలువాతో సత్కరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పర్వవేది బాదం శ్రీను,యాదగిరి,అనిల్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాపూర్‌లో విషాదం..

**యాజమాని నిర్లక్ష్యంతో వెల్డర్ మృతి..**

**బాధిత కుటుంబానికి రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలని సీఐటీయూ డిమాండ్...**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 13(వార్త వేదిక సూర్య ):**
మహబూబ్‌నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ గ్రామంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఓ యువ వెల్డర్ మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. కొనగంటి నాగిరెడ్డి వ్యవసాయ పొలంలోని బర్ల షెడ్డుకు వెల్డింగ్ పనులు నిర్వహిస్తుండగా కరెంట్ షాక్‌కు గురై రాఘవేంద్ర చారి (28) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు దేవరకద్ర మండలం అడవి అజిలాపురం గ్రామానికి చెందిన వడ్ల సత్యనారాయణ కుమారుడు. తన అన్న నరేష్ చారితో కలిసి షెడ్డుకు వెల్డింగ్ పనులు చేస్తుండగా, షెడ్డుపై నుంచి వెళ్లే 11 కేవీ, ఎల్‌టీఈ సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ విద్యుత్ లైన్ల కారణంగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఈ ఘటన యాజమాని నిర్లక్ష్యం, విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే జరిగిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, జిల్లా నాయకుడు రాజ్‌కుమార్ ఆరోపించారు.

# సుంకిశాలలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేయాలి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ల సిర్పంగి స్వామి**



**వలిగొండ: జులై 13 (వార్తా వేదిక సూర్య) :** సుంకిశాల గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ ను మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు డిమాండ్ చేశారు.

సోమవారం రోజున వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో దళిత వాడల సందర్శనలో భాగంగా ఎస్సీ కాలనీలో సర్వే నిర్వహించారు కాలనీలో కమ్యూనిటీ హాల్ లేకపోవడం వల్ల కాలనీ ప్రజలు సభలు,సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా అధికారు లు స్పందించి వెంటనే గ్రామంలో కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గీత,చేనేత కార్మికులకు 55 సంవత్సరాలకు పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు తరతరాలుగా సమాజ అభివృద్ధికి తమ చెమటను ధారపోస్తూ శారీరక శ్రమ ద్వారా కీలక పాత్ర పోషిస్తున్న 55 సంవత్సరాలు నిండిన దళితులందరికీ పెన్షన్లను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక యాదయ్య,పోలేపల్లి స్వామి,నార్కట్పల్లి ఎల్లయ్య, దేశపాక మల్లయ్య,దేశపాక యాదయ్య,ఈర్లపల్లి లక్ష్మమ్మ,పోలేపల్లి రాములు,ఈర్లపల్లి నరసింహ,ఇంజమూరి జహంగీర్,ఈర్లపల్లి మల్లేష్, దేశపాక సుదర్శన్,శేఖర్, అశ్విని,తదితరులు పాల్గొన్నారు.




# గోల్నేపల్లి ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం



**వలిగొండ జులై 13 ,(వార్తావేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోల్నె పల్లి గ్రామంలో సోమవారం ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు సోలి పురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా చిన్న పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం నులిపురుగుల నులి పురుగులు మందులను గ్రామ సర్పంచ్ మరియు ఆశ వర్కర్స్ విద్యార్థి విద్యార్థులకు మందిరము అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాణి మధు మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు యుక్తవయస్కులలో పేగు పురుగుల ఇన్ఫెక్షన్లను నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని తెలిపారు. మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శాలిని ,ఆశా వర్కర్ కాసుల సుష్మ ,ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్ వసంత ,గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**- మోటకొండూరులో విజయవంతంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం**

**- 3,564 మంది పిల్లలకు మాత్రల అందజేత**




**మోటకొండూరు, జులై 13(వార్త వేధిక సూర్య):-** యాదాద్రి జిల్లా మోటకొండూరు మండల పరిధిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు మరియు గురుకుల పాఠశాలల్లో చదువుతున్న పిల్లలతో పాటు బడికి వెళ్లని 1 నుండి 19 ఏళ్ల వయసు గల పిల్లలకు కూడా ఈ మాత్రలను మింగించినట్లు వైద్యాధికారి డాక్టర్ కట్టా విజయ్ తెలిపారు.మండలంలో మొత్తం 3,947 మంది పిల్లలకు మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, సోమవారం నాటికి 3,564 మందికి విజయవంతంగా అందజేశామని డాక్టర్ విజయ్ వెల్లడించారు. 1 నుంచి 2 ఏళ్లలోపు పిల్లలకు సగం మాత్ర (200 మిల్లీ గ్రాములు), 2 నుంచి 19 ఏళ్ల వయసున్న వారికి పూర్తి మాత్ర (400 మిల్లీ గ్రాములు) చొప్పున పంపిణీ చేశారు. వివిధ కారణాల వల్ల ఈరోజు మాత్రలు వేసుకోలేకపోయిన పిల్లల కోసం ఈ నెల 20వ తేదీన 'మాప్ అప్ డే' నిర్వహించి మిగిలిన వారికి కూడా మాత్రలు వేస్తామని, గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రఘురాంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. వైద్య సిబ్బంది విభాగం నుంచి డాక్టర్ హారిక, హెచ్ఈఓ నరసింహ, శ్రీనివాస్, పీహెచ్ఎన్ స్లీవమ్మ, హెచ్ఎస్ సుగుణ అంజుమ్, ఎంఎల్హెచ్పీ పార్వతమ్మ, ఆరోగ్య కార్యకర్తలు సైదులు, ధనమ్మ, విజయ రాణి, సుభాషిని, అరుణ, పద్మావతి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# అంకిరెడ్డి గూడెం సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి

**- ప్రజావాణిలో కలెక్టర్ కు వార్డు సభ్యుల ఫిర్యాదు.**



**చౌటుప్పల్ జులై 13 : (వార్తా వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల మండలం , అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ లో దివీస్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు రూ,98 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులలో సర్పంచ్ మల్లేష్ గౌడ్ తెలంగాణ పంచాయత్ రాజ్ - 2018 చట్టాన్ని ఉల్లంఘించారని ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఆరోపించారు. సోమవారం గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా విధులను ఉల్లంఘన చేస్తూ, అధికార దుర్వినియోగంకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమ అనుచరులకు మద్దుతు ఇస్తూ గ్రామ పంచాయతీ భూములను , రోడ్లను ఆక్రమించుకుంటున్నారని అన్నారు.. ప్రజల ఆస్తులను కాపాడవలసిన సర్పంచ్ రోడ్డు ఆక్రమణకు ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్నారన్నారు. పలు అక్రమాలకు పాల్పడుతున్న అక్కిరెడ్డిగూడెం సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డుపై అక్రమంగా నాటిన కడీలు తొలగించాలని ఆగిపోయిన గ్రామ సీసీ రోడ్డు పనులు పూర్తి చేసి , అభివృద్ధి పనులు పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వలందాసు మహేష్ , వార్డు సభ్యులు బత్తుల అనూష , పాలెం వెంకటేష్ , ముద్దం లింగస్వామి , దొడ్ల అండాలు , దండుగుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది

**- రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్**



**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జులై 13 :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైందని ప్రతి ఓటరు కు ఇచ్చిన ఏమున్యరేషన్ జాగ్రత్తగా నింపి ఎన్నికల అధికారులకు దీూా మరియు మరియు పార్టీల దీూా ఏజెంట్ పారం అందించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పారం నింపి ఇవ్వని పక్షంలో ఓటు ఉండదని ఆయన తెలిపారు. ఏ ఒక్కరూ ఓటు కూడా మిస్ కాకుండా చూసి బాధ్యతగా మన అందరిపై ఉందని ఇంటింటికి వెళ్లి ఓటరుకు కార్యకర్తలు సూచించాలని తెలిపారు.జిల్లాలోని జరుగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ప్రక్రియ అత్యంత కీలకమైంది అన్నారు ప్రతి ఓటరు హక్కును కాపాడుకోవాలని నిర్లక్ష్యం చేయరాదన్నారు జిల్లాలోని ప్రతి కుటుంబ తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన సూచించారు ఎవరైతే సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు నిష్పాక్షపాతంగా పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన కోరారు.

# మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల ఆసుపత్రిగా మార్చాలి

**- గ్రామీణ ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ యంత్రంగా నిర్లక్ష్యం తగదు**

**- గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**






**రామన్నపేట(వార్త వేదిక సూర్య) జులై 13**


రామన్నపేట మండలంమునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల ఆసుపత్రిగా మార్చి పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సిపిఎం మండల కార్యదర్శి,గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, రోగులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ చుట్టూ 14 గ్రామాల ప్రజలకు వైద్య సౌకర్యం కల్పిస్తూ సుమారుగా రోజుకు 150 మంది ఔట్ పేషెంట్లు వస్తున్న ఆసుపత్రి 24 గంటలు వైద్య సౌకర్యం లేకపోవడంతో గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, పాముకాటుకు గురైనప్పుడు అత్యవసర చికిత్స నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం తగదని విమర్శించారు.ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని,ఏదైనా ప్రమాదం,గాయమయ్యి ఆసుపత్రికి వెళితే కనీసం కుట్లు వేసే పరిస్థితి లేదు అని అన్నారు.రోగుల సంఖ్యకు అనుగుణంగా డాక్టర్లు,స్టాఫ్ నర్సులను నియమించాలని 24గంటల ప్రభుత్వ ఆసుపత్రిగా మార్చి గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సౌకర్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు జంపాల అండాలు,మండల కమిటి సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,శాఖ సహాయ కార్యదర్శి గంటెపాక శివ కుమార్, వ్యకాస మండల అధ్యక్షుడు మేడి ముకుంద, మహిళా శాఖ కార్యదర్శి జోగుల ధనలక్ష్మి, నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్, ఎండీ మైనొద్దీన్, జంపాల ఉమాపతి,బూడిద బిక్షం,పుట్టల ఉదయ్ కుమార్,బూడిద ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# అంతుచిక్కని వ్యాధితో చికిత్స పొందుతున్న బాలుడికి ఆర్థిక సహాయం అందించండి..

**మీరు అందించే సహాయం ఒక ప్రాణాన్ని నిలబెడుతుంది..**

**నా కొడుకుని బతికించండి కన్నతల్లి వేడుకలు..**





**చౌటుప్పల్ జులై 13 వార్తా వేదిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండలం,పుట్టపాకహాగ్రామానికిహాచెందిన బాలుడు శివ గత కొన్ని రోజుల క్రితం అకస్మాత్తుగా ఛాతీ కింది భాగం నుండి కాళ్ల వేళ్ల వరకు పక్షవాతం వచ్చింది. మొదట నల్లగొం డలోని రివర్ నిమ్స్ లో చికిత్స అందిం చడం జరిగింది. తరువాత హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న టీఎస్ హాస్పిటల్హాకూ తరలించారు. అక్కడ సుమారు రూ. 1.80 లక్ష లు ఖర్చయినా వ్యాధికి కారణం గుర్తించలేక పోయారు. ప్రస్తుతం పంజాగుట్ట నిమ్స్ లో చికిత్స కొనసాగుతోంది. ఇంకా పలు పరీక్షలు జరుగుతున్నాయి. ఆ బాలుని తండ్రి గత 12 సంవత్సరాల క్రితమే మృతి చెందాడు తల్లి చేనేత కార్మికురాలుగా రోజు కూలిగా పని చేస్తూ ఆ కుటుంబాన్ని పోషిస్తుంది.వారి కుటుంబం ఆర్థికం గా చాలా ఇబ్బందుల్లో ఉంది. ఇప్పటివరకు ఉన్న పొదుపు మొత్తం చికిత్సకే ఖర్చు చేశారు. మానవత దృక్పథంతోహాదాతలు ఎవరైనా ఉంటే మీకు సాధ్యమైనంత మేరకు చిన్న విరాళం అందిస్తే శివ చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందని బాలుడు తల్లి వేడుకుంటున్నారు. మీరు అందించే సహాయం ఒక జీవితాన్ని నిలబెడుతుందని స్వచ్ఛందహాసంస్థలైన అధికారులైన ప్రజాప్రతినిధులైన మీ వంతుగా ఏదో ఒక సహాయం అందించి తన కుమారుడిని బ్రతికించాలని తల్లి ఆవేదన వ్యక్తం చేస్తుంది. సహాయం చేయాలనుకునేవారు ఫోన్ పే/ గూగుల్ పే నెంబర్హా20 7776247, అదేవిధంగా పుట్టపాక కెనరా బ్యాంకు అకౌంట్హా3881108000582 ఐఎఫ్ఎస్సి, సి ఎన్ ఆర్ బి 0003881, పేరు వాసము శ్రీలతహామీ చిన్న సహాయం కూడా ఈ చిన్నారి ఆరోగ్యానికి కొత్త ఆశను అందిస్తుంది. దయచేసి సహాయం చేయండి.


# అక్రమదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఎమ్మార్వో కు వినతి



**భువనగిరి , జూలై 13,(వార్తా వేదిక సూర్య)** ముత్తిరెడ్డిగూడెంలో అన్యాక్రాంతానికి గురవుతున్న దళితుల స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని, అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని కొండమడుగు సార్ నర్సింహ , కొండమడుగు రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దళితులు (మాదిగ) దళితుల స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని, సర్వే చేసి చుట్టూ హద్దురాలను పెట్టాలని, ప్రభుత్వం నుండి ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ భువనగిరి మండల తహశీల్దార్ జగన్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దళితులు మాట్లాడుతూ 100 పైగా దళిత కుటుంబాలు గ్రామంలో నివసిస్తున్నామని గత 200 సంవత్సరాలకు పైగా రాయగిరి ప్రాంతానికి చెందిన ఆనాటి దొర భూమి సర్వే నెంబరు 285 లోని రెండు ఎకరాలకు పైగా భూమిలో చనిపోయిన పూర్వీకుల నుండి బొంద పెడుతున్నామని తెలిపారు. ఇదే సర్వే నెంబర్లు కౌల్ చేసుకుంటున్న రైతులు ఆ స్మశాన భూమిని ఆక్రమించుకుంటే 2001 సంవత్సరంలో ఆనాటి భువనగిరి ఎమ్మార్వో ఆస్మశాన వాటికను సందర్శించి సర్వే చేసి హద్దురాళ్ళు పెట్టి 20 గుంటల భూమిని కేటాయించగా నేడు ఆ భూమి కొంతమేర ఆక్రమణకు గురైందని తెలిపారు. 20 గుంటల స్మశాన వాటికను కేవలం ఏడు గుంటలు మాత్రమేనని పక్కనున్న రైతులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చిన. ఇప్పుడున్న స్మశాన వాటికలోని గోరీలను కూడా ధ్వంసం చేస్తున్నారని, కూలగొడుతున్నారని, ప్రతి పంటకు కొంత భూమిని తోవ్వుతున్నారని దళితుల స్మశాన వాటికను గోరీలను తవ్వడమంటే దళితులను అవమానపరచడమేనని తెలిపారు. మనిషి చనిపోతే బొంద పెట్టడానికి స్మశాన వాటిక అనేది వారి ప్రాథమిక హక్కుని, ఆత్మగౌరవాన్ని కాపాడటంలో అత్యంత కీలకమైన అంశమని తెలిపారు. దళితుల స్మశాన వాటిక ఆక్రమించుకొవడం, దారి మూసివేయడం పరిపాటిగా కొనసాగుతుందని ఆవేదన చెందారు. చట్ట ప్రకారం దళితుల స్మశానాన్ని ఆక్రమించుకున్న, దారి ఆక్రమించుకున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టము కేసు నమోదు చేయాలని ఉన్న ఎందుకు నమోదు చేయడం లేదని అధికారులను, పోలీసులను దళితులు ప్రశ్నించారు. ఇప్పటికైనా దళితుల స్మశాన వాటికకు రక్షణ గోడ (జశీఎజూశీబఅం ఔఃశ్రీశ్రీ) లేదా ఫెన్సింగ్ నిర్మించేలా స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి బాధ్యత తీసుకొని నిధులు కేటాయించాలని, తహశీల్దార్ గారు వెంటనే స్పందించి భూమిని సర్వే చేసి, ఆక్రమణలను తొలగించాలి, స్మశాన వాటికకు వెళ్లేందుకు శాశ్వత రహదారి, స్నానాలకు నీటి సౌకర్యము, దింపుడు గల్లము కూడా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కొండమడుగు అశోక్ , గ్రామానికి చెందిన కొండమడుగు చంద్రయ్య, పోశయ్య, రవి , సాయిలు, స్వామి, కుమార్, ప్రశాంత్, రామ నరసింహ, కాసారం మల్లయ్య, వంటల స్వామి, పల్లెర్ల మల్లేశం, బూరుగు యాదగిరి, బోనగిరి బాలయ్య, గంధ మల్ల బాలరాజు, పల్లెపాటి పాండు, కర్ణాకర్, కర్రె మధు, బుద్ధ విరాజ్ తదితరులు పాల్గొన్నారు

# 59 జీవోలో ఇళ్లను క్రమబద్ధీకరించాలి

**- రిజిస్ట్రేషన్ అధికారులకు స్వతంత్ర సమరయోధులు మాజీ సైనికుల విజ్ఞప్తి**



**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య జులై 13 :** జిల్లాలోని స్వాతంత్ర సమరయోధులు మాజీ సైనికులకు సంబంధించిన ఇళ్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను జీవో 58 59 కింద చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈ మేరకు సంగారెడ్డి తో పాటు పటాన్చెరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బాధితులు అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. రెండు వారాల నుంచి స్వాతంత్ర సమరయోధులు సైనికులకు సంబంధించి ఫ్లాటును 22ఏలో చేర్చి 59 జీఓ లో క్రమబద్ధీకరించాలని కోరారు. క్రమబద్ధీకరణ నోచుకోకపోవడంతో బ్యాంకు ఇఎంఐ లు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వాపోయారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు స్పందించి స్వాతంత్ర సమరయోధులు సైనికులకు న్యాయం చేయాలని విన్నవించారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 55 || మంగళవారం || జులై 14, 2026




# చేనేత కార్మికులకు పని కల్పించే ధ్యేయంగా పనిచేస్తాం

» జనంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షులు వనం శ్రీనివాస్

» నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




ప్రమాణ స్వీకారం చేసిన సిల్క్, చేనేత సహకార సంఘం కార్యవర్గం

**రామన్నపేట (వార్త వేదిక సూర్య) జూలై 13 :** చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించే విధంగా నూతన కార్యవర్గం పనిచేస్తుందని జనంపల్లి వెంకటరమణ చేనేత సహకార సంఘం అధ్యక్షులు వనం శ్రీనివాస్ అన్నారు. సోమవారం చేనేత సహకార సంఘం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఎన్నికల అధికారి తరుణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని సంఘ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. సంఘం ఉపాధ్యక్షులు ఎక్కలదేవి నరసింహ, కార్యదర్శి సంగిశెట్టి గోవర్ధన్, కోశాధికారి కైరంకొండ సరిత, డైరెక్టర్లు సంగిశెట్టి ధనుంజయ, సంగిశెట్టి బిక్షం, కర్నాటి నరసింహ, కైరంకొండ శ్రవణ్ కుమార్, సంగిశెట్టి అనిత లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చేనేత వృత్తిదారులు, కార్మికులు, పద్మశాలీలు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి

- కలెక్టర్




**భువనగిరి టౌన్ జూలై 13, (వార్త వేదిక సూర్య) :** సోమవారం కలెక్టరేట్ సమావేశ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 113 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 56, హౌసింగ్ 10, మున్సిపాలిటీ 7, సర్వే ల్యాండ్ 5, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 4, సంక్షేమ శాఖ 4,జిల్లా పరిషత్ 4, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు 3, విద్యాశాఖ 3,వైద్య ఆరోగ్య శాఖ 3, వ్యవసాయ 2, ఉపాధి కల్పన 2, పంచాయతీ 2, సమాచార శాఖ, ఇరిగేషన్, ట్రాన్స్పోర్ట్, పశు సంవర్ధక శాఖ, ఫుడ్ సేఫ్టీ, ఫిషరీస్, కోపరేటివ్, అటవీ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కృతిక,జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జెడ్పీ సీఈఓ శోభా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరంలో జాతీయ నట్టల నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ



**రామన్నపేట జూలై 13 (వార్తా వేదిక సూర్య) :** రామన్నపేట మండలం,ఇంద్రపాలనగరం గ్రామంలో జాతీయ నట్టల నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, సింగణబోయిన గణేష్ యాదవ్, ప్రధానోపాధ్యాయులు శేఖర్, వీూనాూ (ఫీమేల్) జి. సునీత, ఆశా కార్యకర్తలు బాలమణి, వరలక్ష్మి, శ్యామల, వసంత, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, నీరుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి అర్హత కలిగిన బాలబాలికకు ఆల్బెండాజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని అధికారులు సూచించారు.




# ప్రత్యేక సమగ్ర సవరణ అనేది ఒక యుద్ధం లాంటింది, అందరూ సైనికుల్లా పని చేయాలి

- తెలంగాణ సాంస్కృతిక కార్పొరేషన్ చైర్మన్ వెన్నెల గద్దర్

- సర్ ప్రక్రియ వేగవంతం కోసం బిఎల్ఏ లకు, నాయకులకు దిశా నిర్దేశం చేసిన జగ్గారెడ్డి, నిర్మల





**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య జులై 13:** ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) అనేది ఒక యుద్ధం లాంటిదని, దీన్ని ఎదుర్కునేందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుని లాగా పోరాడాలని తెలంగాణ సాంస్కృతిక శాఖ కార్పొరేషన్ చైర్ పర్సన్ వెన్నెల గద్దర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ , ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమగ్ర సవరణ పై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బిఎల్వో లు మీ దగ్గరకు రాకున్నా మీరే వెళ్లాలని బిఎల్ఏ లు, నాయకులకు సూచించారు. ఓట్ నమోదు కాకపోతే వ్యక్తిగతంగా ఓటర్ కే నష్టం కాబట్టి ఓటర్ లు కూడా తమ ఓటహక్కును నమోదు చేసుకోవాలనే ఆతృత, ఆసక్తి ఉండాలన్నారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదు-రోజుల్లోనే సర్ ప్రక్రియ పూర్తి అయ్యేలా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ పని మనది, మన సంగారెడ్డి కోసం పని చేస్తున్నామనే విషయాన్ని దృష్టి లో పెట్టుకుని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనితా సంతోష్, అంజమ్మ సత్యనారాయణ, నాయకులు కూన సంతోష్, షఫీ హాఫీజ్, కిరణ్ గౌడ్, రఘు గౌడ్, జార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయంలోనికి సెల్‌ఫోన్ నిషేధం

- వీఐపీలు,అధికారులు పాటించాల్సిందే

- నిభందనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు



**యాదగిరిగుట్ట జులై 13 (వార్త వేదిక సూర్య) :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సెల్ ఫోన్ల వినియోగం పూర్తిగా నిషేధించబడింది. సామాన్య భక్తులతో పాటు వీవీఐపీలు, ఆలయ సిబ్బంది కూడా ప్రధాన ఆలయం లోపలికి మొబైల్ ఫోన్లు తీసుకురావడాన్ని దేవస్థానం అధికారులు కఠినంగా నిషేధించారు. ప్రధాన ఆలయంలో భద్రత, పవిత్రతను కాపాడేందుకు మరియు మూలవిరాట్టు చిత్రాలు బయటకు లీక్ కాకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిభందనలు ఇదివరకే ఉన్నా, తుంగలోకి తొక్కేసారు. ప్రస్తుతం భక్తులకు మాత్రమే చెల్లుబాటు అయ్యే విధంగా ఉండేది. ఇప్పుడు ప్రధానలయంలో మినిస్ట్రీరియల్ సిబ్బంది, తాజాగా వీవీఐపీలు మట్నదలుకొని అధికారులు, సిబ్బంది, అర్చకులు, పోలీసులు, మీడియా, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, స్లీపర్లకు నిబంధన వర్తించనుందని తెలియజేసారు. ఎవరైనా ప్రధాన ఆలయంలోకి సెల్‌ఫోన్ తీసుకెళ్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆలయ ఈవో భవాని శంకర్ వెల్లడించారని సమాచారం. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి ఆలయ భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇదిలా ఉండగా విఐపిలకోసం లిఫ్ట్ లో వేళ్ళు మార్గంలో భద్రతా తనిఖీ కోసం ఉపయోగించే వెహంత్ టెక్నాలజీస్ ఎక్స్-రే సామాను తనిఖీ యంత్రాంగం ఈ యంత్రంలో,స్కానింగ్ టన్నెల్ గుండా సంచులను రవాణా చేయడానికి మోటారుతో నడిచే రోలర్ కన్వేయర్ బెల్ట్ ఉంటుంది. ఇందులో అత్యవసర స్టాప్ బటన్లు మరియు కార్యాచరణ స్థితి సూచిక లైట్ల వంటి కీలకమైన భద్రతా భాగాలు ఉంటాయి. ఇలాంటి యంత్రం నిరూపయోగంగా పక్కనపెట్టి ఎలాంటి కట్టుదిట్టమైన చెర్యలు తీస్కుంటారో వేచిచుడాల్సిందే, స్థానికులు మాత్రం మూడు రోజుల ముచ్చట్లు అన్నట్లు ఆరోపణలు చేస్తున్నారు...

## వైటీడి బోర్డు సభ్యులు ఈశ్వరమ్మ పై అనుచిత వ్యాఖ్యలపై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు




**యాదగిరిగుట్ట జులై 13 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఒక బీసీ మహిళా బడుగు బలహీనత వర్గం నుండి ఎంపికైన గౌరవ బోర్డు సభ్యులని చూడకుండా ఇష్ట రీతిలో తల్లి లాంటి మహిళ పై అనుచిత అసభ్య పదజాలాలతో వ్యాఖ్యలు చేశారని వెనకబడిన కులాలలో ఒక పెద్ద మనిషిని ఎంపిక చేసి ప్రభుత్వం గౌరవ సభ్యులుగా నియమించిన విషయం తెలిసి ఓర్వలేని తనంతో ఇంత దారుణమైన వ్యాఖ్యలు చేయడంపై న్యాయపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేసిన యాదగిరిగుట్ట మసాయిపేట గ్రామానికి చెందిన బీమగాణి నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీ ఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జక్కిడి శివ చరణ్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భీమగాని నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల చంద్రయ్య యాదవ్, గుణగంటి బాబురావు గౌడ్ శ్రీశైలం, భీమగాని వెంకటేష్, మాటూరి సురేష్, అరె సుధాకర్, నవీన్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ జిల్లా నూతన గవర్నర్‌కు ఘన స్వాగతం

- విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ









**చౌటుప్పల్ జులై 13 వార్తా వేదిక సూర్య :** అంతర్జాతీయ లైన్స్ క్లబ్ సమావేశంలో నల్లగొండ జిల్లా నూతన గవర్నర్ గా ౯.జ. ప్రసాద్ ,హాంకాంగ్ లో ప్రమాణస్వీకారం చేసి స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవ వారు నూతన గవర్నర్ కు ఘన స్వాగతం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంకిరెడ్డిగూడెంలో గల మైనార్టీ ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదిగా నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, సమాజ సేవతో పాటు విద్య సేవకు, లైన్స్ క్లబ్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా గవర్నమెంట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా నాయకులు తీగల మోహన్ రావు, బాచుపల్లి రవీందర్రావు, దాచేపల్లి ప్రకాష్, ఉప్పు ఆంజనేయులు, అతహర్ పాషా, దాచేపల్లి రాజు, బత్తిని రఘు, గోశిక కరుణాకర్, కామిశెట్టి భాస్కర్, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కొసనం రామ్ రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్, దాచేపల్లి శ్రీను, తిరందాసు జగన్నాథ్, సిలివేరో మంగయ్య, చింతల ప్రభాకర్ రెడ్డి, వేముల నరసింహ, సరోజ సత్యనారాయణ, పోలోజు శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

## 'ఫెస్టివోగ్'లో తారల సందడి



**హైదరాబాద్ ,జులై 13 వార్తా వేదిక సూర్య :** జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10 లో 'ఫెస్టివోగ్' భారతీయ లగ్జరీ చేనేత, కౌట్యూర్ ను సినీ తారలు శ్రియ శరణ్, మంచు లక్ష్మి, నవదీప్ కలిసి ప్రారంభించారు. అమెరికాలో దాదాపు పదేళ్లుగా భారతీయుల విశ్వాసాన్ని పొందిన ప్రీమియం లగ్జరీ ఫ్యాషన్ బ్రాండ్ ఫెస్టివోగ్. అమెరికా వెలుపల ప్రారంభమైన తొలి స్టోర్ ఇదే కావడం విశేషం. అరుదైన చేనేత వస్త్రాలు, పెళ్లి వేడుకల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బ్రైడల్ కలెక్షన్లు, కౌట్యూర్ దుస్తులను హైదరాబాద్ ఫ్యాషన్ ప్రియులకు అందుబాటులోకి తెచ్చారు. అమెరికాలోని డల్లాస్‌లో ఫెస్టివోగ్ ఫ్లాగ్‌షిప్ స్టోర్ దేశంలోని అతిపెద్ద భారతీయ బ్రైడల్ బుటిక్‌లలో ఒకటిగా పేరొందింది. సంస్థ వ్యవస్థాపకురాలు భావనా ధనేకుల, భాగస్వామి సింధు కొసరాజు మాట్లాడుతూ.., భారత్‌లో తొలి స్టోర్‌కు హైదరాబాద్‌ను ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సంప్రదాయాన్ని, ఆధునికతను సమన్వయం చేసుకున్న హైదరాబాద్ నగరంలో ప్రత్యేక చేనేత, నాణ్యమైన కళాత్మక దుస్తులకు విశేష ఆదరణ ఉందని, అందుకే తొలి భారతీయ స్టోర్‌ను ఇక్కడ ప్రారంభించినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఈ స్టోర్‌తో ఫెస్టివోగ్ భారతీయ లగ్జరీ ఫ్యాషన్ రంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని, ప్రత్యేకమైన వేడుకల కోసం అరుదైన, విలాసవంతమైన వస్త్రాలను కోరుకునే వారికి ఇది ప్రీమియం గమ్యస్థానంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**